

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (గురు) సా.6.22
సహరి(శుక్ర) ఉ.4.45

ఎండా కాలమ్

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమండ్రి	33.0	21.0



నమో..నారసింహాయ..

కోరుకొండ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.. పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామిని దర్శించుకుంటున్నారు. బుధవారం మధ్యాహ్నం స్వామి రథోత్సవం సాగింది.. పెద్ద ఎత్తున భక్తజనం హాజరై రథం వెంట కదిలారు.. ఓం నమో నారసింహాయ నినాదాలతో కోరుకొండ గ్రామం దద్దరిల్లింది.. రాత్రికి నరసన్న కల్యాణం వేడుకగా జరిపారు. పండితుల వేద మంత్రోశ్చరణల మధ్య కన్నుల పండువగా సాగింది.. చిత్రంలో కల్యాణోత్సవానికి ముస్తాబైన స్వామి అమ్మవారు..

- 7లో



ఆర్వో దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆదిరెడ్డి వాసు తదితరులు

వలంటీర్లతో ఎంపీ చీకటి ఒప్పందం

టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20 : రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ నగరంలో వలంటీర్లతో రహస్య సమావేశం నిర్వహించి చీకటి ఒప్పందాలు చేస్తున్నాడని టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం దేవిచౌక్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా భరత్ రామ్ నగరంలో వలంటీర్లతో రహస్య సమావేశాలు నిర్వహించి వలంటీర్లు రాజీనామా చేసి.. వైసీపీ తరపున ఏజెంట్లుగా పనిచేయండని ఒత్తిడి చేస్తున్నాడని చెప్పారు. వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని మెరుగైన జీతాలు ఇస్తామని తమ నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఎప్పుడో చెప్పారన్నారు. భరత్ రామ్ తమను తప్పుడు దారికి వాడుకుంటున్నాడని వలంటీర్లే చెప్పారన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవి వరప్రసాద్, టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్ , తెలుగు యువత నాయకుడు యిన్నమూరి దీపు, ఉర్లంకల లోకేశ్, ఉప్పులూరి జానకిరామయ్య, ఛాన్ బాషా, మాలే విజయలక్ష్మి, ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, టీ బాబి, అహ్మద్, బషీర్, కరగాని వేణు, సాల్మన్ రాజు, మీసాల నాగమణి, బేసరి చిన్ని, సలాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు..

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20: ఎంపీ మార్గాని భరత్ రామ్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఓటర్లను ప్రలోభపెడుతున్నాడని టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎన్నికల ఆర్వో దినేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆర్వోను కలిసి పిర్యాదు అందించారు. ఈనెల 19న వలంటీర్లతో నగరంలో ఓటర్లకు చీరలు పంపిణీ చేయించారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని దానికి సంబంధించిన ఆడియోక్లిప్ పెన్ డ్రైవ్‌ను ఆర్వోకు అందించారు. భరత్ రామ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆర్వో స్పందించి విచారణ జరిపి 48 గంటల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ ను కలిసిన వారిలో జనసేన సిటీ ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణి, బీజేపీ నాయకులు బూరా రామచంద్రరావు, కురగంటి సతీష్ ఉన్నారు.



గౌరీపట్నంలో పాదయాత్ర ప్రారంభించిన గోపాలపురం నియోజకవర్గ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

టీడీపీ గెలవాలని సంకల్ప యాత్ర

గౌరీపట్నం టూ ద్వారకాతిరుమలకు పాదయాత్ర

దేవరపల్లి/గోపాలపురం మార్చి 20 : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడాలని గోపాలపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మద్ది పాటి వెంకట్రాజు అన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నం దైవసన్నిధి నుంచి ద్వారకాతిరుమల చినవెంకన్న దేవస్థానం వరకు టీడీపీ విజయం సాధించాలని కోరుతూ సుమారు 80 కిలోమీటర్ల మేర బుధవారం నుంచి సంకల్ప యాత్ర ప్రారంభించారు. గౌరీపట్నం కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మేరీమాత ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి బుధవారం పాదయాత్ర ఆరంభించారు. నిర్మలగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ జాన్‌పీటర్ మద్దిపాటికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తొలిరోజు గౌరీపట్నం దుద్దుకూరు, చెరుకుమిల్లి, చిట్యాల, పెద్దాపురం,వేళ్లచింతలగూడెం, గోపాలపురం, వాదాలకుంట మీదుగా సాగిన సంకల్ప యాత్ర బుధవారం సాయంత్రానికి వాదాల కుంట చేరుకుంది. తొలిరోజు 19.1 కిలోమీటరు మేర పాదయాత్ర చేశారు. రెండో రోజు వాదాలకుంట నుంచి పాదయాత్ర ఆరుగ్రామాల మీదుగా 22.3 కిలోమీటర్లు సాగి రాత్రి అనంతపల్లి చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు సువర్ణ రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు ఆండ్రూ అనీల్, టీడీపీ నాయకులు గన్నమని హరికృష్ణ, ముళ్ళపూడి దొరాజీ, పెను మత్స సుబ్బరాజు, ముళ్ళపూడి సత్యనారాయణ, సుబ్బారావు, ఆండ్రూ వెంకటేశ్వరరావు, ఆండ్రూ సత్తిరాజు, కాకర్ల రామతులసి, బళ్ళా సూర్యచక్రం, బీజేపీ నాయకులు కాట్రగడ్డ రవీంద్ర జనసేన నాయకురాలు వేణుమాధవి తదితరులు పాల్గొన్నారు.

కురిసింది వాన..



రాజమహేంద్రవరం, మార్చి 20(ఆంధ్రజ్యోతి)/పెరవలి/ నిడదవోలు /కొవ్వూరు : అల్పపీడన ద్రోణి ప్రభావం.. వాతావరణ మార్పులతో జిల్లాలో బుధవారం ఆకాశం మేఘావృతమై వాతావరణం ఒక్కసారిగా చల్లబడి భారీ వర్షం కురిసింది. వారం పది రోజులుగా వేసవిని తలపించేలా ఎండలు ఎక్కువగా కాస్తుండడంతో ప్రజానీకం తీవ్ర ఆపసోపాలకు గురయ్యారు. బుధవారం సాయంత్రం నుంచి చలిగాలి వీయడంతో పాటు వాతావరణం బాగా చల్లబడింది. మంగళవారం కడియం, రాజమహేంద్రవరం రూరల్‌లో కొద్ది వర్షపాతం నమోదు కాగా, రాజమహేంద్రవరం, ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరుగా వర్షం పడింది. ఈ వర్షాల వల్ల రబీ పంటకు ఏ మాత్రం నష్టం లేదని అధికారులు తెలిపారు.ప్రస్తుతం 800 హెక్టార్లలో వరికోతలు పూర్తయ్యాయని..పొట్టమీద ఉన్న వరికి నష్టం లేదని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు తెలిపారు. భారీ వర్షం కురిసినప్పటికి ఎటువంటి గాలులు వీయకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.



వైసీపీ నాయకులు చెప్పేవన్నీ గాలి మాటలే.. అంతంటారు.. ఇంతంటారు.. చివరికి ఎటూ తేల్చ కుండా వదిలేస్తారు.. ఇటువంటి ఘటనలు కోకొల్లలు.. దీనికి కులగణన కూడా ఒక ఉదాహరణ.. గతేడాది నవంబరు 17న సచివాలయ ఉద్యోగులను కులగణనకు ఉరుకులు.. పరుగులు పెట్టించారు.. తీరా చూస్తే నేటికీ లెక్క తేల్చలేదు.. ఏ వర్గం ఎంతనేది చెప్పకుండా దాచేశారు.. ఎన్నికల వేళ లెక్కలు విడుదల చేయకపోవడంపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు...

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

కులగణన సర్వే చేశారు..ఎన్నికల ముందే ప్రకటిస్తామన్నారు..కులాల వారీ లెక్కలతో పాటు వారి ఆర్థిక పరిస్థితులు సేకరించారు.. నవంబరు 17న రాజమహేంద్రవరంలో ఆరు జిల్లాల మీటింగ్ పెట్టి కులగణన వల్ల వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రకటించారు.రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. ఇక ఎలా ప్రకటి స్తారు అని సమాజంలోని అనేక వర్గాల ప్రజలు, ముఖ్య ంగా బీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. బీహార్‌లో కులగణన చేసి వివరాలు ప్రకటించారు. రాష్ట్రంలో మాత్రం వైసీపీ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గా లను ఉద్ధరించడం కోసం సాహసం చేసి కులగ ణన చేపట్టినట్టు గొప్పగా చెప్పుకుంది. కానీ సర్వే పూర్తయినా వివరాలు ప్రకటించకుండా దాచేసింది. దీనిపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

టీడీపీ చేస్తానంటే..

తెలుగుదేశం పార్టీ తాము అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే అధికార వైసీపీ ప్రభుత్వం అనూహ్యంగా కులగణన ప్రస్తావన తెరపైకి తెచ్చి సర్వే కూడా నిర్వహించింది. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న కులాలకు గుర్తింపు తేవడానికి సీఎం జగన్ కులగణనకు శ్రీకారం చుట్టారని వైసీపీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. అయితే ఇవన్నీ గాలిమాటలేనని తేలిపోయాయి. 1872లో కులగణన జరిగింది.. తర్వాత 1901, 1911,1921, 1931లో కూడా జరిగిందని కానీ స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కులగణన మానేసి జనగణన మాత్రమే చేస్తున్నారని వైసీపీ నేతలు అప్పట్లో వాపోయారు. రాష్ట్రంలో 723 కులాలు ఉన్నాయని వారి వివరాలు తెలిస్తే మేలు చేయవచ్చనేది వైసీపీ నేతల వాదన. ఈ మేరకు సచివాలయ ఉద్యోగులతో సర్వే చేయించారు. మొత్తం గడువు పేరుతో పరుగులు పెట్టించారు. తీరా చూస్తే అంతా అయినా తరువాత కులగణన ఊసే ఎత్తకపోవడం గమనార్హం.

తేలని లెక్క.. వర్గాలకు దగా..

జిల్లాలో సుమారు 20 లక్షల మంది జనాభా ఉన్నారు. 16,05,762 మంది మంది ఓటర్లు ఉన్నారు. కులగణన పూర్తయితే అన్ని సామాజిక వర్గాల వివరాలు వస్తాయని.. వాటి ఆధారంగా తమ హక్కుల కోసం పోరాడవచ్చని ఎదురు చూశారు. అయితే అధికార వైసీపీ దగా చేసింది. ఈ లెక్కల్లో బీసీల జనాభా ఎక్కువ ఉంటుందని, ఇంకా కొన్ని సామాజిక వర్గాల జనాభా కూడా ప్రస్తుతం రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తున్న లెక్కల కంటే ఎక్కువ ఉంటుందని అందరూ భావించారు. అయితే అధికార వైసీపీ ప్రభుత్వం మాత్రం లెక్క తేలనీయలేదు. దీంతో కొన్ని నియోజకవర్గాల్లో సీట్లకు ఇబ్బంది కలుగుతుందని, ఎన్నికల ముందు ఎక్కువ జనం ఉన్న సామాజిక వర్గాలు అనేక డిమాండ్లు పెడతాయని భయంతో వైసీపీ ప్రభుత్వం లెక్కలు బయటకు రాకుండా ఆపేసిం దనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో వైసీపీ ఒక సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి కూడా ఈ లెక్కలు దాచేసినట్టు విమర్శలు ఉన్నాయి. కేవలం ఎన్నికల కోసమే కులగణ ఎత్తుగడ ఆదరాబాదరా తెచ్చారని, కులగణన చేసిన తర్వాత ఏమైనా ఇబ్బందులు ఉంటాయని భయపడిన వైసీపీ లెక్కలు తేల్చకుండా తొక్కేసిందే ఆవేదన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల్లో ఉంది. 2011 తర్వాత జనాభా లెక్కలు కూడా జరగలేదు.అందువల్ల ఎస్సీ ఎస్టీ వర్గాల్లో పెరిగిన జనాభా లెక్కలు కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. తమను వైసీపీ మోసం చేసిందనే బాధ అన్ని వర్గాల్లో ఉంది.

సెన్సెస్.. సస్పెన్స్

- నేటికీ తేలని కులగణన
- అంతా సర్కారు ఆర్భాటమే
- పరుగులు పెట్టించి సర్వే మూలకు
- ఎందుకు చేశారనేది అనుమానం
- లెక్కలు చెప్పాలని డిమాండ్
- అయినా పట్టని ప్రభుత్వం
- ఎన్నికల వేళ ఇదో జగన్మాయ

తొలి సమావేశం ఇక్కడే..

ఆంధ్రప్రదేశ్‌లో కులగణన మీద వివిధ వర్గాలు , బీసీనేతల అభిప్రాయాలు ,సూచనలు, సలహాలు తీసుకోవడం కోసం గత ఏడాది నవంబరు 17న రాజమహేంద్రవరంలోని మంజీరా హోటల్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలోని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోని ఆరు జిల్లాల పరిధిలో తొలి సమావేశం పెట్టారు. ఆరు జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు, మంత్రులు వస్తారని విస్తృతంగా ప్రచారం చేశారు. జిల్లా కలెక్టర్ డా.కె.మాదవీలత ఆధ్వర్యంలో అధికారికంగా సమావేశం జరిగింది. ఈ సభకు కేవలం మంత్రి వేణు, ఎంపీ భరత్, పీడీఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు తప్ప ముఖ్యులెవరూ హాజరు కాలేదు.ఓ ఎమ్మెల్యే వచ్చినా మౌనంగా ఉండి వెళ్లిపోయారు.అపుడే ఈ కులగణన కేవలం ఎన్నికల హడావిడి మాత్రమేనని చాలా మంది ఆరోపించారు. అలానే అయింది.

ప్రచార అనుమతులకు సువిధా పోర్టల్

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



నమూనా ఈవీఎం పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సువిధా హెల్ప్ డెస్క్, నమూనా ఈవీఎం పనితీరును జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కే.మాధవీలత పరిశీలించారు.కలెక్టరేట్‌లో బుధవారం సువిధా డెస్క్‌లో అందించే సేవలపై ఆరాతీశారు. ఈవీఎం పనితీరును అధికారులను అడిగితెలుసుకున్నారు. రాజకీయ పార్టీలకు, పోటీలో ఉండే అభ్యర్థులకు అందజేసే సేవలు, యాప్‌లో అనుమతిని ఏవిధంగా అప్‌లోడ్ చేయాలి తదితర సూచనలపై డ్యూటీలో ఉన్న సిబ్బంది నుంచి సమాచారం తెలుసుకున్నారు. సువిధా యాప్‌లో డేటా ఎంట్రీ నమోదు చేయడం, దరఖాస్తుల స్వీకరణ , అందచేయవలసిన ధ్రువపత్రాలు , నామినేషను దాఖలు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారానికి కావాల్సిన అనుమతులన్నీ సువిధ పోర్టల్ ద్వారా తీసుకోవాలని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థులు ముందుగా రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే సువిధాలో వాటిని పరిశీలించిన ఆర్వో సహేతుక విధానంలో వాటికి అనుమతులు జారీ చేస్తారన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా సువిధాలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

మోరంపూడి జంక్షన్‌లో ట్రాఫిక్ మళ్లింపు

హైవేపై వెళ్లే వాహనాలకు వర్తించదు : ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మార్చి 20(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం మోరంపూడి కూడలిలో ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నిమిత్తం గురువారం (నేడు) నుంచి 15 రోజుల పాటు ట్రాఫిక్‌ని మళ్లిస్తున్నామని ఎస్పీ జగదీశ్ తెలిపారు. నామవరం నుంచి మోరంపూడి సెంటర్ గుండా నగరంలోకి వచ్చే వాహనాలు సాయినగర్ దుర్గాదేవి దేవాలయం వద్ద కుడి వైపునకు తిరిగి గాదాలమ్మనగర్ రోడ్ మీదుగా అప్సర లాడ్జి వద్ద జాతీయ రహదారిపైకి రావాలన్నారు. హుకుంపేట సెంటరుకు సాయినగర్ దుర్గాదేవి గుడి ఎదురుగా ఉన్న రోడ్ ద్వారా గంగిరెడ్ల కాలనీ గుండా వెళ్లాలన్నారు. నామవరం నుంచి వచ్చే భారీ వాహనాలు సాయినగర్ హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న రోడ్‌లో గాదాలమ్మ రోడ్డు మీదుగా జాతీయ రహదారికి చేరుకోవాలని చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్ వైపు నుంచి నామవరం వెళ్లాల్సిన వాహనాలు వీఎల్‌పురం వినాయకుడి గుడి రోడ్డు గుండా రైతు బజార్ సెంటర్, కవలగొయ్యి, నేషనల్ హైవే, నిమ్మకాయల మార్కెట్ రోడ్(గాదాలమ్మ గుడి రోడ్) మీదుగా ప్రయాణించాలన్నారు. జాతీయ రహదారిపై నేరుగా విశాఖపట్నం-విజయవాడ, విజయవాడ నుంచి విశాఖ వైపు ప్రయాణించే వాహనాలకు ఈ ట్రాఫిక్ మళ్లింపూ వర్తించదని ట్రాఫిక్ డీఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోళ్లు

రబీలో 3.20 లక్షల ధాన్య సేకరణ లక్ష్యం : కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్ మార్చి 20 : జిల్లాలో 2023-24 రబీ సీజనులో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ పేర్కొన్నారు. రబీ సీజనుకు సంబంధించి ధాన్యం సేకరణపై రెవెన్యూ, పౌరసరఫరాల, వ్యవసాయ, సహకార, తూనికలు కొలతలు, రవాణా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కాస్టోడియన్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రబీ సీజనులో 3.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 231 కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి ఆ మేరకు కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. 57,313 మంది రైతులు 1,31,159 ఎకరాల్లో వరి పంట ఈ క్రాప్ నమోదు చేశారని జేసీ తేజ్‌భరత్ తెలిపారు. ధాన్యం సేకరణకు 2,310 మంది హమాలీలను, 355 వాహనాలను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సబ్ కలెక్టర్ అనుతోష్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

గత డీసీహెచ్‌ఎస్ రమేష్‌కిశోర్‌పై విచారణ 7



ఎన్నికల వేళ సోషల్ మీడియాతో బహుపరాక్

- ఎన్నికల వేళ వేళాకోళం వద్దు
- ఇష్టానుసారం పోస్టులు పెడితే జైలుకే
- అనవసర పోస్ట్‌లు షేర్ చేసినా ఇబ్బందే
- వదంతులు, ట్రోలింగ్‌లు వ్యాప్తి చేయవద్దు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే నేరం
- సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా
- జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

సెల్‌ఫోన్ వల్ల ప్రపంచం కళ్ల ముంగిటకు వచ్చిందని సంబుర పడాలో.. అదే ఉపకరణం వల్ల జీవితాలు గాడి తప్పుతున్నాయని బాధపడాలో తెలియని సందిగ్ధం. ప్రాణాలు మింగేసే స్థాయికి సోషల్ మీడియా ప్రభావం పెరిగిపోవడం మేధావులను సైతం ఆం దోళనలోకి నెట్టేస్తోంది.ఈ క్రమంలో ఎన్నికల వేళ సెల్‌ఫోన్‌తో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా లేకపోతే మాత్రం తీవ్ర పరిణామాలకు స్వాగతం పలికినట్లే. ఇష్టానుసారం పోస్ట్ పెట్టేస్తాం.. మంచీచెడుతో మాకేం పని? షేర్ చేసేస్తాం.. బొటన వేలే కదా లైక్ కొట్టేస్తాం అంటే మాత్రం కటకటాల్లోకి నెట్టేయడానికి పోలీసులు 'సిద్ధం'గా ఉన్నారు. పౌరులుగా బాధ్యతాయుతంగా ప్రవ ర్తించాలని.. ఎన్నికల వేళ ఆ తీరు మరింత అవసరమని గుర్తు చేస్తున్నారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

ఒక్క క్లిక్‌తో కటకటాల్లోకి..?

సెల్‌ఫోన్‌లు వచ్చిన కొత్తలో సమాచారం కోసం, ఫొటోలు తీసుకోవడానికి ఉపయోగించేవారు. పెద్దగా ఇబ్బందులూ ఉండేవి కావు. కానీ రానురాను సాంకేతికత అభివృద్ధి చెంది వాట్సప్,ఫేస్‌బుక్, ట్విట్టర్(ఎక్స్), ఇన్‌స్టాగ్రాం వంటి రకరకాల సోషల్ మీడియా ప్లాట్ ఫాంలు అందుబాటులోకి వచ్చాయి. అయితే వాటి ద్వారా ఉపయోగం ఎంత ఉందో.. అంతకంటే ఎక్కువ ప్రమా దం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల ప్రవర్తనా నియమావళి-2024 అమల్లోకి వచ్చింది. ముఖ్యంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై సైబర్ క్రైం పోలీసులు, నిఘా వర్గాలు, దర్యాప్తు బృందాలు, సీబీఐ, సీఐడీ, ఈడీ, ఆర్‌ఏడబ్ల్యు(రా) వంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు గట్టిగా దృష్టి సారించాయి. తేడా వస్తే పోస్ట్ పెట్టిన వారితో పాటు షేర్ చేసిన వాళ్లనూ జైలుకు పంపించడానికి సిద్ధంగా ఉన్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఉద్దేశంతో లేదా పరోక్షంగా కారణం అయ్యే విధంగానో క్లిక్ మనిపిస్తే రక్కున చర్యలు తీసుకోవడానికి అధునాతన సాంకేతికత, వెయ్యి కళ్లతో రేయింబవళ్లు వేచి చూస్తున్నాయి. ట్రోలింగ్‌లను, వదంతులు, తప్పుడు వార్తలు, కథనాలు వ్యాప్తి చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో అడ్మిన్లు కచ్చితంగా బాధ్యతాయుతంగా ఉండాలి. గ్రూప్‌లోని ప్రతి సభ్యుడూ తప్పకుండా అడ్మిన్‌కి తెలిసిన/పరిచయస్తులు అయి ఉండాలి. ప్రతి పోస్టుకు అడ్మినే బాధ్యత వహించాలి.ఒకవేళ అభ్యంతరకర వదంతులను గ్రూపులో లేదా వ్యక్తిగతంగా పోస్టు/షేర్ చేస్తే వెంటనే బాధ్యత కలిగిన పౌరుడిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పోలీసులు రకరకాల ప్రశ్నలతో ఇబ్బందులకు గురిచేస్తారేమోననే సందేహం విడనాడాలి. అభ్యంతరకరంగా ప్రవర్తించిన సభ్యులను గ్రూప్ నుంచి తొలగించాలని లేకపోతే అడ్మిన్‌పై చర్యలు తప్పవు. విద్వేషాలు రేకెత్తించే, అల్లర్లకు కారణమయ్యేవి, తప్పుడు, తెలియని సమాచారం, వర్గపోరు, శాంతిభద్రతల విఘాతానికి దారి తీసేవి,మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు, తప్పుదారి పట్టించే సమాచారం వంటివి పోస్ట్, షేర్ చేయరాదు.

చిక్కామా శిక్ష తప్పదు..

ఒకవేళ అడ్మిన్ వివాదాస్పద పోస్టు పెడితే ఐటీ యాక్ట్‌తో పాటు ఐపీసీ సెక్షన్ 153(ఏ) ప్రకారం 5ఏళ్ల వరకూ జైలు శిక్షకు గురయ్యే అవకాశం ఉంది. ఆన్ లైన్‌లో వేధింపులు, సోషల్ మాడియాలో ట్రోలింగ్‌లు చేస్తే ఐటీ చట్టంలోని సెక్షన్ 67 ప్రకారం జైలుకు వెళ్లడానికి సిద్ధపడాలి. ఉద్దేశపూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా వేధించడం, అదేపనిగా సంప్రదించడం, దూషించడం, అవమానించడం చేస్తే ఐపీసీ సెక్షన్ 354 ప్రకారం గరిష్ఠంగా ఐదేళ్ల వరకూ శిక్ష పడొచ్చు. ఎన్నికల వేళ చట్టాలను మరింత పటిష్ఠంగా అమలు చేస్తుండడంతో తప్పించుకొనే అవకాశమే ఉండదని గుర్తుంచుకోవాలి. ఎలా దొరుకుతాం అనే సందేహాన్ని పక్కన పెడితే చిక్కులు తప్పతాయి.అధునాతన సాంకేతికతతో ఐపీ అడ్రసుల ఆధారంగా ఏ సెల్‌ఫోన్ నుంచి ఎప్పుడు పోస్ట్ చేశారు, ఎవరు ఎప్పుడు షేర్ చేశారనే విషయాలు పోలీసులు పట్టేస్తారు. నేరస్తులను కటకటాల్లోకి నెట్టేస్తారు.

కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ



ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. సోషల్ మీడియాపై మరింత దృష్టి సారించాం. ప్రతిక్షణం గమనిస్తూ ఉంటున్నాం. సామాన్యులను లక్ష్యంగా చేసుకొని లేదా అశాంతి రేకెత్తే విధంగా, అసభ్యకర, రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, షేర్ చేయడం, ట్రోలింగ్‌లు వంటి వాటిని తీవ్రంగా పరిగణిస్తాం. సైబర్ బుల్లి షీట్లు తెరుస్తాం. చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి. ఏదైనా ఇబ్బందికర పోస్టులపై సమాచారం ఉంటే పోలీసులకు అందించాలి. వారి వివరాలను అవసరమైతే గోప్యంగా ఉంచుతాం.

అప్రమత్తంగా ఉండాల్సిందే..

సోషల్ మీడి యా ప్లాట్‌ఫాంలను ఎక్కువగా ఉపయోగించే వారిలో 46 రకాల హానికరమైన ప్రభావాలు శరీరంపై ప్రతి కూలంగా పనిచేస్తాయని సిడ్నీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ వెల్లడించింది. ఉద్యోగంలో పనితీరు, విద్యా సామర్థ్యం, కుటుంబ బాంధవ్యాలపై ప్రతికూల పభావం చూపుతుందని, ఆర్థికంగానూ ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు వస్తాయని తెలిపింది. ఈ సమస్యలతో ఆం దోళన పెరగడం,ఒత్తిడికి గురికావడం, ఆత్మహత్యలవైపు పరిస్థితులు దారితీయడం తదితర రుగ్మతల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో వీడియోలు, ఫొటోలు పోస్ట్/షేర్ చేసే ముందు చాలా అప్రమత్తంగా ఉండాలి. ఇప్పుడు ఆన్‌లైన్‌లో మార్ఫింగ్ చేసే యాప్‌లు కోకొల్లలుగా లభ్యమవుతున్నాయి. పెద్దగా చదువుకోకపోయినా ఎడిటింగ్ యాప్‌ల ద్వారా మార్ఫింగ్‌లు చేసి పోస్ట్‌లు పెడుతున్నారు. సైబర్ నేరాలు చేసే వాళ్లలో 90 శాతం మంది పదో తరగతి కూడా పాస్ కానివాళ్లే ఉంటున్నారని.. వాళ్లు పీజీలు చేసిన వారినీ బురిడీ కొట్టిస్తున్నా రనే భయంకరమైన వాస్తవాలను పలు నివేదికలు బయట పెడుతున్నాయి. వ్యక్తిగత ఫోన్ నెంబర్లను సోషల్ మీడియా ద్వారా షేర్ చేయకపోవడమే మంచిది.ఇంటి అడ్రస్‌ని పెట్టడం, నేరపూరిత సమాచారాన్ని పోస్ట్ లేదా షేర్ చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. చిన్న పిల్లల ఫొటోలను పోస్ట్ చేస్తే వారి భద్రతకు ముప్పు తెచ్చినట్లేనని గుర్తుంచుకోవాలి. బ్యాంక్ ఖాతా ఇతర మదుపుల విషయాలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి.

భరతం పడుతుంది

సార్వత్రిక ఎన్నికల (2024) షెడ్యూల్ విడుదల అయ్యింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వచ్చేసింది. ఈ నేపథ్యంలో అక్రమాలకు, నిబంధనల ఉల్లంఘనలకు అవకాశం ఎక్కువగా ఉన్నాయి. ఎలాగైనా సరే గెలవాలనే ఆలోచనతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని రెచ్చిపోవచ్చు. ఎన్నికల నిబంధనలను సైతం తుంగలో తొక్కేవాళ్లు లేకపోలేదు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వలంటీర్ల వ్యవస్థ అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేసేందుకు సిద్ధమవుతోంది. అవినీతి కార్యకలాపాలు కావచ్చు..నిబంధనల ఉల్లంఘన కావచ్చు.. శాంతిభద్రతల అంశం కావచ్చు..ఎక్కడ ఏం జరుగుతుందో తెలియదు. అది ఎలాంటి ఉపద్రవానికి దారి తీస్తుందో తెలియదు. అయితే వాటికి అడ్డుకట్ట వేయడానికి ఎలక్షన్ కమిషన్ ఓ దివ్యాస్త్రాన్ని తీసుకువచ్చింది. అదే 'సి విజిల్ యాప్'

● పెద్దాపురం/సామర్లకోట

ఎన్నికల వేళ పౌరుల చేతిలో దివ్యాస్త్రం సి విజిల్ యాప్
నిబంధనల ఉల్లంఘనలు, అక్రమాలపై స్పాట్‌లో ఫిర్యాదు చేసే సాంకేతిక పరిజ్ఞానం





రిజిస్ట్రేషన్ ఇలా చేసుకోండి..

గూగుల్ ప్లే స్టోర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం వారి సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీఫోన్ నంబరు ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి. ఓటీపీ వస్తుంది. దాన్ని నమోదు చేస్తే సి విజిల్ యాప్ సిద్ధమైనట్టే. దీని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చు.

వీటిపై ఫిర్యాదు చేయవచ్చు..

డబ్బు పంపకాలు, ఉచితాలు, బహుమతులు అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం, మద్యం, మత్తు పదార్థాల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాల్లో తరలించడం, ఇలాంటి ఉల్లంఘనలను ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రికార్డ్ చేసి అప్‌లోడ్ చేయండి.

అసలు ఏంటీ యాప్..

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఈ సి విజిల్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా అందులో పొందుపరచవచ్చు. ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్నికల అధికారులు రంగంలోకి దిగుతారు. దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై కచ్చితమైన చర్యలు తీసుకుంటారు. దీన్ని పౌరులు ఎవరైనా వినియోగించవచ్చు. పార్టీలకు అతీతంగా ఎవరు అవినీతికి పాల్పడినా ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు.

5 నిమిషాల్లో

యాప్‌లో వివరాలు పొందుపరచగానే జిల్లా ఎన్నికల అధికారి 5 నిమిషాల్లో దానిని ఫీల్డ్ యూనిట్‌కు పంపిస్తారు. వారు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. విచారించి 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తారు. అనంతరం ఎన్నికల అధికారికి నివేదిస్తారు. ఆయన దానిపై 50 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు. ఇలా 100 నిమిషాల్లో సి విజిల్ యాప్‌లో చేసిన ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటారు. మీరు చేసిన ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంది.



ఫిర్యాదు చేసే విధానం

యాప్ ఓపెన్ చేయగానే తెరపై ఫొటో, వీడియో, ఆడియో అనే మూడు ఆప్షన్లు ఉంటాయి. ఫొటో ద్వారా ఫిర్యాదు చేయాలనుకుంటే ఫొటో ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. లోకేషన్ నమోదవుతుంది. ఉల్లంఘనకు సంబంధించిన ఫొటోను అప్‌లోడ్ చేయండి. ఏ రాష్ట్రం, ఏ నియోజకవర్గం అనే వివరాలను నమోదు చేయాలి. ఉల్లంఘనను క్లుప్తంగా వివరించాలి.



అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే..

జె.సీతారామారావు, ఆర్డీవో ఎన్నికల రిటర్నింగ్ అధికారి

ఎన్నికల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల సంఘం సి విజిల్ యాప్‌ను రూపొందించింది. ఎన్నికల్లో అరాచకాలు, అక్రమాలకు పాల్పడే వారిని ఈ యాప్ ద్వారా పట్టించి వారికి చరమగీతం పాడొచ్చు. సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఎక్కడైనా ఎన్నికల ఉల్లంఘనలు కనిపిస్తే ఫిర్యాదు చేయండి.

12 రకాల గుర్తింపు కార్డులు



అమలాపురం టౌన్/కలెక్టరేట్(కాకినాడ), మార్చి 20: ఓటు హక్కును వినియోగించుకునేందుకు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి వినియోగించుకోవచ్చునని బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డులో అక్షర దోషాలు ఉన్నా ఆ ఓటరు నిజమైన ఓటరేనని నిర్ధారించుకున్న తర్వాత ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు. ఓటరు గుర్తింపు కార్డులో ఫొటో తప్పుగా ఉంటే మాత్రం ఇతర 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపి ఓటు వేయవచ్చునన్నారు. ఓటర్ల జాబితాలో నమోదైన ఓవరసీస్ ఓటర్లు ఒరిజినల్ పాస్‌పోర్టును గుర్తింపుగా మాత్రమే చూపించి ఓటు వేయాల్సి ఉంటుందని, ఇతర గుర్తింపు కార్డులను అనుమతించబడవన్నారు. ఓటు హక్కు వినియోగానికి సూచించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఆధార్‌కార్డు, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు, పోస్టాఫీసులు జారీచేసిన పాసు పుస్తకాలు, కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్సు స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫొటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కంపెనీలు జారీచేసిన ఉద్యోగ గుర్తింపుకార్డులు, సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వశాఖ జారీ చేసిన దివ్యాంగుల గుర్తింపు కార్డులో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్



కలెక్టరేట్(కాకినాడ),మార్చి 20: ఎన్నికల విధుల్లో ఉన్న జర్నలిస్టులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చునని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. దీనికి అవసరమైన ఫారమ్ 12 (డి) దరఖాస్తును పొందాలన్నారు. అయితే అక్రిడిటేషన్ కార్డుతో పాటు ఎసెన్షియల్ సర్వీసెస్ షీట్‌ను నింపి ఈనెల 22వ తేదీ ఉదయం 11 గంటలలోపు 9494156640 నెంబర్‌కు వాట్సాప్ చేయాలన్నారు. ఇలా వాట్సాప్ చేసిన వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని కలెక్టర్ కృతికా శుక్లా చెప్పారు.

జంట హత్యలు

● కాకినాడ జిల్లా చేబ్రోలులో కలకలం
● వివాహేతర సంబంధాల నేపథ్యంలో దారుణ ఘటన


సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గొల్లప్రోలు రూరల్, మార్చి 20: తనతో సహజీవనం చేస్తున్న మహిళ మరొకరితో సన్నిహితంగా ఉండడాన్ని ఓ వ్యక్తి జీర్ణించుకోలేకపోయాడు. వారిని అంతమొందించి కక్ష తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. సహజీవనం చేస్తున్న మహిళను, ఆమెతో సన్నిహితంగా ఉంటున్న వ్యక్తిని కత్తితో పొడిచి చంపేశాడు. సదరు మహిళ తల్లిపై కూడా దాడి చేయడంతో ఆమె తీవ్రగాయాలతో చికిత్స పొందుతోంది.. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో బుధవారం జరిగిన ఈ సంఘటన సంచలనం రేకెత్తించింది. చేబ్రోలు గ్రామానికి చెందిన పెండ్యాల లోవ(39) అనే మహిళ కొంతకాలంగా భర్తకు దూరంగా ఉంటున్నది. ఆమె అదే గ్రామానికి చెందిన లోకా నాగబాబుతో కొంతకాలంగా సహజీవనం చేస్తోంది. తనతో కాకుండా లోవ ఇదే గ్రామంలోని పోసిన శ్రీనివాస్(45)తో సన్నిహితంగా ఉంటుండడంతో వారి మధ్య సంవత్సరకాలంగా వివాదాలు జరుగుతున్నాయి. పలుమార్లు లోవను హెచ్చరించినా లెక్క చేయకపోవడంతో ఆగ్రహించిన నాగబాబు పలుమార్లు వారిపై దాడికి ప్రయత్నించాడు. బుధవారం ఉదయం చేబ్రోలు శివారులోని పెద్దింటమ్మతల్లి గుడి వద్ద అత్యంత సన్నిహితంగా వారిద్దరూ ఉండడాన్ని గుర్తించి నాగబాబు ఇద్దరిపై కత్తితో దాడి చేసి విచక్షణారహితంగా నరికి హత్య చేశాడు. అనంతరం లోవ, శ్రీనివాస్‌ల మధ్య సంబంధాన్ని ప్రోత్సహిస్తుందనే కోపంతో లోవ తల్లి విసరపు లక్ష్మిపై కత్తితో దాడి చేసి అక్కడ నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన లక్ష్మిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జంట హత్యలు చేబ్రోలు పరిసర గ్రామాల్లో కలకలం సృష్టించాయి. హత్యకు గురైన ఇద్దరు రక్తపుమడుగులో ఉండిపోయారు. సంఘటనా స్థలాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ భాస్కరరావు, కాకినాడ డీఎస్పీ హనుమంతరావు, ట్రైనీ డీఎస్పీ ప్రమోద్, పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్‌ఐ బాలాజీ పరిశీలించారు. కాగా హత్యకు గురైన లోవకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తెకు ఇటీవలే వివాహం జరిగింది. పోసిన శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.


లోవ (ఫైల్‌ఫొటో)


పోసిన శ్రీనివాస్

లారీ ఢీకొనడంతో ఇద్దరు మహిళలు మృతి

లలితా ఇండస్ట్రీస్‌లో ఘటన



పెద్దాపురం, మార్చి 20: కాకినాడ జిల్లా పెద్దాపురం నుంచి వాలుతిమ్మాపురం వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న లలితా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇద్దరు మహిళా కార్మికులు లారీ ఢీకొని మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దాపురం రాజీవ్ కాలనీకి చెందిన కామిశెట్టి కామేశ్వరి (51), పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన మోటుపల్లి నాగరత్నం (65) ఇద్దరూ రైస్ మిల్లులో విధులకు రోజూలాగే హాజరయ్యారు. మధ్యాహ్నం భోజనాల అనంతరం మళ్లీ యథావిధిగా పనులు చేసుకుంటుండగా ఇంతలో వర్షం కురవడంతో పక్కనే ఉన్న గోడ వద్ద నిలబడ్డారు. ఇంతలో అక్కడే ఉన్న లారీని డ్రైవర్ బ్యాక్ చేస్తున్నాడు. గోడ వద్ద నిలబడి ఉన్న వారిని డ్రైవర్ గమనించకుండా వెనక నుంచి బలంగా ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఇద్దరూ కూలీలు మృతిచెందారు. నాగరత్నానికి నలుగురు కుమారులు కాగా మిల్లులో పనిచేసుకోవడంతో పాటు పింఛన్ సొమ్ముతో జీవనం సాగిస్తోంది. కామేశ్వరి భర్త మృతిచెందగా రైస్‌మిల్లు ద్వారా వచ్చిన ఆదాయంతోనే జీవనం సాగిస్తోంది. ఇదిలా ఉండగా ఫ్యాక్టరీ యాజమాన్యం కూలీలు మృతిచెందిన విషయం బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించింది. మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి గుట్టుచప్పుడు కాకుండా తరలించింది. వివరాలు నమోదు చేయకుండా మృతదేహాలను మార్చురీలో పెట్టి ఆసుపత్రి సిబ్బంది తాళాలు వేయడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఈ విషయంపై ఎస్‌ఐ సురేష్ సం ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అలాగే కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పూర్వ డీసీహెచ్‌ఎస్ రమేష్‌కిశోర్‌పై కొనసాగుతున్న విచారణ

కొవ్వూరు, మార్చి 20: గతంలో తూర్పుగోదావరి జిల్లా డీసీహెచ్‌ఎస్‌గా పనిచేసిన డాక్టర్ టి.రమేష్‌కిషోర్‌పై ప్రభుత్వానికి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం కొవ్వూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విచారణ చేపట్టారు. విచారణ అధికారి, విజయనగరం డీసీహెచ్‌ఎస్ డాక్టర్ బి.గౌరీ శంకరరావు ఫిర్యాదుదారులను, అప్పట్లో పనిచేసిన వైద్యులు, వైద్య సిబ్బందిని ఒక్కొక్కరిగా పిలిచి విచారించారు. డాక్టర్ బి.గౌరీశంకరరావు మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ న్యాయవాదులు గొట్టిముక్కల అనంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావులు గతంలో తూర్పుగోదావరి జిల్లా డీసీహెచ్‌ఎస్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్‌పై ప్రభుత్వానికి, మెడికల్ అండ్ హెల్త్ విజిలెన్స్ అధికారులకు, జిల్లా కలెక్టర్ స్పందనలోను 2021 జూన్ 18వ తేదీన ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందన్నారు. రమేష్‌కిశోర్ రాజమహేంద్రవరం ఆసుపత్రిలో ఎక్కువ కాలం పనిచేశారని, మహిళా ఉద్యోగులను వేధించడంతో వేధింపులు తాళలేక ఉద్యోగులు మెడికల్ లీవులు పెట్టారని, ఆరోగ్యశ్రీ డాక్టర్లకు ఇచ్చిన సొమ్మును సొంత అవసరాలకు వాడుకున్నారని, గ్లౌజులు పేషెంట్లతో కొనుగోలు చేయించారని, 8సంవత్సరాలుగా బది లీ చేయకుండా ఎలా ఒకేచోట ఉంచారని వచ్చిన ఫిర్యాదులపై అప్పట్లో పనిచేసిన వైద్య సిబ్బందిని, ఫిర్యాదుదారులను, డాక్టర్లను విచారించారన్నారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

దాట్ల దేవదానంరాజుకు పురస్కారం


దేవదానంరాజును సత్కరిస్తున్న ప్రముఖులు

యానాం, మార్చి 20: కథకుడు, బహుగ్రంథకర్త దాట్ల దేవదానం రాజుకు సృజనాత్మక సాహిత్యం విభాగంలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం ప్రదానం చేసింది. హైదరాబాద్‌లోని విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన పురస్కార సభలో తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ టి.కిషన్‌రావు, మెట్రోరైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, రిజిస్ట్రార్ భట్టు రమేష్ పురస్కారాన్ని అందించారు. దాట్ల దేవదానంరాజుకు పురస్కారం లభించడంతో కళైమామణి విష్ణుమూర్తి, శిఖామణి, పీఆర్‌ఎల్ స్వామి, మధునాపంతుల సత్యనారాయణమూర్తి, ముమ్మిడి నాగప్రసాద్, చింతా కొండలరావు, జిమ్మి, రామ్మోహనరావు, డాక్టర్ శివప్రసాద్‌లు అభినందనలు తెలిపారు.

కళ్యాణం..కమనీయం

కోరుకొండ లక్ష్మీనరసింహుని పరిణయం


కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కోరుకొండ, మార్చి20: కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి శ్రీ భూసమేత అనంత పద్మనాభ స్వామి వార్ల దివ్య కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి 11గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది. ఒకే రోజు ఒకే శుభ ముహూర్తంలో ఇటు లక్ష్మీనరసింహస్వామి వారికి, క్షేత్ర పాలకుడైన శ్రీ భూ సమేత అనంత పద్మనాభ స్వామి వారికి కల్యాణం నిర్వహించారు. రథోత్సవం అనంతరం బుధవారం రాత్రి స్వామివారిని, అమ్మవారిని రథం పై నుంచి ఎదుర్కోలుతో నూతన వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు సమర్పించి ఆలయానికి తీసుకుని వచ్చారు. అక్కడ స్వామివారికి, అమ్మవారికి మంగళస్నానాలు జరిపించారు. అనువంశిక ధర్మకర్తలు పరాసర లక్ష్మీనరసింహభట్టర్, పరాసర రంగరాజ భట్టర్ పర్యవేక్షణలో ఆగమ బ్రహ్మ పాణింగపల్లి పవన్‌కుమార్ ఆచార్యులు కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాలను పెద్దింటి రంగాప్రసాద్ దంపతులు, పెద్దింటి చంటిబాబు దంపతులు పీటలపై కూర్చుని జరిపించారు. వీరితో పాటు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు, అన్నవరం దేవస్థానం జాయింట్ కమిషనర్ కె.రామచంద్రమోహన్ మరో 300 మంది యజమాన దంపతులు స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం, అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి తుమ్మిడి బ్రదర్స్, కోరుకొండ గ్రామ పంచాయతీ వారు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాలు తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.

కనుల పండువగా రథోత్సవం

కోరుకొండ, మార్చి20: కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి దివ్యకల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అంతకుముందు స్వామివారిని, అమ్మవారిని పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెగా అలంకరించి శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆగమ బ్రహ్మ పాణింగపల్లి పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో అనువంశిక అర్చక స్వాములు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నవరం దేవస్థానం అదనపు కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆధ్వర్యంలో ఎస్వీ రంగరాజభట్టర్, లక్ష్మీనరసింహస్వామి భట్టర్ సమక్షంలో రథానికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజశ్రీ దంపతులు, బీజేపీ నాయకుడు నీరుకొండ వీరన్నచౌదరి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు గోవిందా అంటూ రథాన్ని ముందుకు లాగారు. భక్తుల భజనలు, గరగ నృత్యాలు, కోలాట నృత్యాలు, మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, భక్తుల గోవింద నామస్మరణలతో రథోత్సవం ఘనంగా జరిగింది. వర్షం రాకతో రెండుసార్లు రథోత్సవానికి ఆటంకం కలిగింది. అనంతరం సాయంత్రం దిగ్విజయంగా ముందుకు సాగింది. వేలాది మంది భక్తులు అరటిపండ్లు స్వామి వారి రథంపై వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు లేకుండా వర్షపు జల్లుల మధ్య స్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.


రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వెంకన్న హుండీల ఆదాయం రూ.93.10 లక్షలు



ఆత్రేయపురం, మార్చి 20: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీలను పర్యవేక్షణాధికారులు డి.నాగమల్లేశ్వరరావు, ఎం.రాధాకృష్ణ, బి.కిరణ్, బి.నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. 28 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.71,44,868, అన్న ప్రసాద హుండీల ద్వారా రూ.21,65,525... మొత్తం రూ.93,10,393 ఆదాయం లభించింది. బంగారం 40 గ్రాములు, వెండి కిలో, వివిధ దేశాల కరెన్సీ లభి ంచింది. క్షేత్ర పాలకుడు అన్నపూర్ణా సమేత విశ్వేశ్వరస్వామి హుండీల ఆదాయం రూ.2,36,159 లభించినట్టు ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఉప కమిషనర్, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు. లెక్కి ంపులో ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పశువుల కాపరి మృతి

కాకినాడ జిల్లా వ్యాప్తంగా దంచికొట్టిన వర్షం


గండేపల్లి వద్ద హైవేపై వర్షపు నీరు


కాకినాడలో వడగండ్లు

ప్రత్తిపాడు, మార్చి 20: కాకినాడ జిల్లా వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రత్తిపాడు మండలం టి.రాయవరం గ్రామంలో బుధవారం సాయంత్రం పిడుగుపాటుకు గురై పశువుల కాపరి మృతి చెందగా మరొక యువకుడు గాయపడ్డాడు. రాయవరం గ్రామానికి చెందిన పద్దేటి మహేష్(28)నాలుగు గేదెలను మోపుకుంటూ రాయవరం సమీపంలోని వంతెన వద్ద పొలంలో ఉండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అదే క్రమంలో పిడుగు పడటంతో పొలంలో గొడుగుతో పశువులను కాస్తున్న మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ సంఘటనకు సమీపంలో రహదారిపై ఉన్న కొండి సత్తిబాబు గాయపడ్డాడు. గ్రామంలో పద్దేటి కృష్ణ, సావిత్రి దంపతుల మూడో కుమారుడు మహేష్ ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని సర్పంచ్ తటవర్తి సుబ్బారావు, ఎంపీటీసీ రామన్న దొర పరామర్శించి సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. సంఘటనాస్థలాన్ని వీఆర్వో ప్రసాద్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక


ఉపాధ్యాయులతో వెంకటదుర్గ

ఐ.పోలవరం, మార్చి 20: అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం జి.వేమవరం హైస్కూల్ విద్యార్థిని బొమ్మిడి పూర్ణిమవెంకటదుర్గ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 26 నుంచి అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటుందని పీడీ జి.కళావతి తెలిపారు. వెంకటదుర్గను బుధవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. దుర్గకు తర్ఫీదునిచ్చిన కళావతిని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జంపా హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి అడ్డగళ్ల నాగరామప్రసాద్‌ను సన్మానించారు. జడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, సర్పంచ్ నల్లా సుదర్శన్‌రావు, సొసైటీ అధ్యక్షుడు మెండా వెంకన్న, పీఎంసీ చైర్మన్ మద్దిశెట్టి వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఏజెన్సీ సమాచారం

ఎన్నికల నిర్వహణపై ఎస్పీ సమీక్ష

చింతూరు, మార్చి 20 : ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. బుధవారం చింతూరులో ఎస్పీ డివిజను స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలు సరిహద్దున ఉన్నందున ఆయా రాష్ట్రాలలో ప్రధానంగా ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్‌లలో మావోయిస్టు ప్రభావం అధికంగా ఉన్నందున విధ్వంసాలు, అవాంతరాలు చోటుచేసుకోకుండా భద్రత ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషను సీఐ, ఎస్ఐలు వారి పరిధిలోని పోలింగు కేంద్రాలను విజిట్ చేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దులలో బోర్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, గంజాయి రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన సిబ్బంది లేదా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఓఎస్డీ మహేశ్వరరెడ్డి, ఏఎస్పీ రాహుల్ మీనా, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

అకాల వర్షంతో దెబ్బతిన్న వరి



దేవీపట్నం మార్చి 20: వర్షంతో ఇందుకూరుపేట, శరభవరం, దేవారం, పోతవరం,ఫజుల్లాబాద్, ఇందు కూరు గ్రామాల్లో వరి నేలకొరిగింది. దీంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. పంట చేతికొచ్చే సమయంలో ఇలా జర గడంతో ఆవేదన చెందుతున్నాడు.

'రంప'పై టీడీపీ అధిష్ఠానం ఆరా

రంపచోడవరం, మార్చి20: రంపచోడవరం అభ్యర్థిత్వం విషయంలో తెలుగుదేశం ఆశావాహుల్లో చోటు చేసుకున్న పోరుపై అధిష్ఠానం దృష్టి సారించి ఆరా తీస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపో కుండా కూటమి కృషి చేస్తుంటే, అందుకు భిన్నంగా ఇక్కడ నేతలు ఎవరి దారి వారిదే అన్నట్టుగా వ్యవహరిస్తున్న పరిణామాలను అధిష్ఠానం సీరి యస్‌గా తీసుకుంది. ఇక్కడి వివాదంపై నియోజకవర్గ పరిశీలకుడి నుంచి ఇప్పటికే నివేదిక రప్పించుకుంది. అంతే కాకుండా పూర్వపు తూర్పు గోదావ రి జిల్లాలోని ముఖ్యనేతల దృష్టిలో కూడా ఈ వివాదాన్ని ఉంచి పరిష్కార మార్గాన్ని చూడాలని సూచించినట్టు సమాచారం. ముఖ్యంగా ఇక్కడ అభ్యర్థిని ఖరారు చేసే సందర్భంలో తమ అభిప్రాయం తెలుసుకోకపో వడంపైనే ముగ్గురు మాజీలూ ఆవేదనగా ఉన్నారు. మరోపక్క టీడీపీ అభ్యర్థి ఆయా మండలాల్లో పర్యటిస్తూ తనను బలపర్చాల్సిందిగానూ, తెలు గుదేశానికి విజయాన్ని ఇచ్చి మన్యంలో అరాచకపాలన అంతమొందించేం దుకు ఒకతాటిపైకి రావాలని కోరుతున్నారు. మొత్తంగా ఇక్కడ వివాదానికి ముగింపు పలకాలని అధిష్ఠానం భావిస్తోంది.

వృద్ధులకు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్

రంపచోడవరం, మార్చి20: ఈ ఎన్నికల్లో ఓటర్లలో 85 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్లను ఇవ్వవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎన్నికల్లో 85 సం.లు దాటిన వృద్ధులు, విక లాంగులు కోరితే వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు వారి గుర్తింపును పరిశీలించి ఈ అవకాశాన్ని కల్పించాలని పేర్కొంది.

'రంపలోనే ఓట్ల లెక్కింపు కేంద్రం'

రంపచోడవరం, మార్చి20: ఈ ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గా నికి సంబంధించి ఓట్ల లెక్కింపును రంపచోడవరంలోనే నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ అంశాన్ని రంపచోడవరం సబ్ కలె క్టర్ ప్రశాంత్‌కుమార్ బుధవారం సూచన ప్రాయంగా వెల్లడించారు. 1999 వరకూ ఈ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు రంపచోడవరంలోనే కొనసాగింది. కాగా 2004 నుంచి 2019 వరకూ జరిగిన నాలుగు ఎన్నికల్లో ఒక మారు రాజమండ్రి రూరల్ బొమ్మూరులోనూ, మూడు సార్లు కాకినాడలోనూ ఓట్ల లెక్కింపును చేపట్టారు. అయితే ఇప్పుడు పాడేరు కేంద్రంగానే అరకు, పాడేరు, రంపచోడవరం లెక్కింపు నిర్వహిద్దామని భావించినా రంపచోడ వరం నుంచి పాడేరుకు 399 కేంద్రాల నుంచి బ్యాలెట్ యంత్రాలను సురక్షి తంగా తరలించడం ఇబ్బందికరం కావడంతో పాటు రాజకీయ పార్టీలు కూడా రంపచోడవరంలోనే లెక్కింపు నిర్వహించాలని కోరాయి. దీంతో ఎన్నికల సంఘం అనుమతితో రంపచోడవరంలోనే లెక్కింపు నిర్వహించా లని భావిస్తున్నారు. ఇందుకోసం వీలుగా స్ట్రాంగ్ రూమ్‌గా రంపచోడవరం గురుకుల బాలికల జూనియర్ కళాశాలను సిద్ధం చేస్తున్నారు.

'ఎన్ని సార్లు ప్రారంభిస్తారు'

రాజవొమ్మంగి మార్చి 20: రాజవొమ్మంగి పోలీసు స్టేషన్‌లో నిర్మించిన ఓ భవనాన్ని అనేక కార్యక్రమాలకు ఇప్పటికే పోలీసులు ఉపయోగిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ఆ భవనం లో నిర్వహించిన ఓ కార్యక్రమానికి రంపచోడవరం ఏఎస్పీ జగదీశ్ అడహళ్లి కూడ హాజరయ్యారు. అయితే అదే భవనానికి బుధవారం ఏఎస్పీ జగదీశ్ అడహళ్లి ప్రత్యేక పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దీనిపై పలు విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. కాగా బుధవారం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రా జవొమ్మంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసి నాయుడు, ఎస్ఐ వెంకయ్య, జడ్డంగి ఎస్ఐ రఘునాథరావు పాల్గొన్నారు.

'శిరీషా గెలుపే లక్ష్యం'

రంపచోడవరం, మార్చి20: రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అధినేత చంద్రబాబు బలపర్చిన మిరియాల శిరీష గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలూ పని చేయాలని తెలుగుదేశం ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు చవలం బాపన్నదొర, మహిళా నేత, మాజీ సర్పంచ్ చారపు గంగాదేవి పిలుపునిచ్చారు. వీరి వెంట తెలుగుదేశం నాయకులు తైలం గంగాధరరావు, ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, మీరా, రాజు, ఉసిరజొన్నల సర్పంచ్ నూకరాజు తదితరులు ఉన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి

రంపచోడవరం, మార్చి 20: మన్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేం దుకు రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని రంపచోడవరం రిటర్నింగ్ అధి కారి, సబ్ కలెక్టర్ ప్రశాంత కుమార్ కోరారు. బుధవారం తన కార్యాల యంలో ఈ మేరకు ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని, 399 పోలింగ్ కేంద్రాలను నిర్వ హిస్తున్నామని వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తు.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఎక్కడ ఉల్లంఘన జరిగినా ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.

టీడీపీలోకి 400 కుటుంబాలు

రంపచోడవరం, మార్చి 20: అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవ ర్గంలోని గంగవరం మండలంలో ఒక్క బుధవారం నాడే 400 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గంలో అనంతబాబు అరాచకా లను నిరోధించాలన్నా ఈ సారి తెలుగుదేశాన్ని గెలిపించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాము అర్జున, గణజాల తాతారావు, మరిశెట్ల వెంకటేశ్వరరావు, సంగం శ్రీకాంత్, మట్టా మెహర్‌బాబాగౌడ్, షేక్ సుభానీ, జనసేన నాయకులు కుంజం సిద్ధు, కోసు ముసలయ్య పాల్గొ న్నారు.

వైసీపీకి సహకరిస్తున్న వలంటీర్‌పై వేటు

కూనవరం,మార్చి20: వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్న వలంటీ ర్‌పై వేటుపడింది. కూనవరం మండలం పెద ఆర్కూర్ పంచాయతీ పరిధి లోని గండికొత్తగూడెంలో పనిచేస్తున్న తెల్లం సత్యనారాయణ సోషల్ మీడి యాలో వైసీపీకి అనుకూలంగా పోస్టులు పెడుతుండడంతో అతనిపై కొంత మంది ఫిర్యాదు చేశారు. దీంతో కూనవరం ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ వలంటీ ర్ తెల్లం సత్యనారాయణను అసెంబ్లీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించాడని నిర్ధా రించి అతన్ని విధుల నుంచి తొలగించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కాపీని వలంటీర్, పంచాయతీ సెక్రటరీకీ, జిల్లా కలెక్టర్‌కు అందించారు.

వంతలకే టికెట్ ఇవ్వాలని పూజలు

ఎటపాక, మార్చి 20: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా వంతల రాజేశ్వరికే టికెట్ ఇవ్వాలని ఎటపాక టీడీపీ నాయకులు బుధ వారం తెలంగాణలోని మేడారంలో సమ్మక్క- సారలమ్మలకు పూజలు నిర్వహించారు. అరకు పార్లమెంటరీ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్, మండలాధ్యక్షుడు పుట్టి రమేష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మాట్లాడుతూ వంతలకు టికెట్ ఇస్తే నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు సీఎం కావాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాటి చలపతి, కా నూరి బుల్లెబ్బాయి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, గొడేటి రవికుమార్ పాల్గొన్నారు.

శోభన్‌బాబుకు ఘన నివాళులు

రాజమహేంద్రవరం కల్చరల్, మార్చి 20 : తెలుగు సినిమా ఉన్నంత కాలం శోభన్‌బాబు బతికే ఉంటారని సేవా సమితి గౌరవ అధ్యక్షుడు అల్లు బాబి అన్నారు. శోభన్‌బాబు 16వ వర్థంతిని పురస్కరించుకుని బుధవారం గోదావరి బండ్ రోడ్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అభిమానులు భారీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సలహాదారులు బళ్ళా శ్రీని వాసరావు,సేవా సమితి అధ్యక్షుడు కొనకళ్ళ శ్రీనివాస్, కార్యదర్శి పూడి శ్రీనివాస్, ఏలూరు, తణుకు, కాకినాడ, భీమవరం, అమలా పురం, వైజాగ్ శోభన్‌బాబు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



ఐక్యత చాటుతున్న టీడీపీ-జనసేన-బీజేపీ నేతలు ఆదిరెడ్డి, అనుశ్రీ, బొమ్మల



అనపర్తి: పులగుర్తలో టీడీపీలోకి వచ్చిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రామకృష్ణారెడ్డి

కూటమి అభ్యర్థులను గెలిపించాలి

• సమావేశంలో టీడీపీ-జనసేన-బీజేపీ నేతల పిలుపు

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20: మరొక 50 రోజుల్లో జరిగే ఎన్నికల్లో కూ టమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని టీడీపీ-జనసేన-బీజేపీ నేతలు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం హోటల్ జగదీశ్వరిలో బుధవారం జరి గిన సిటీ నియోజకవర్గ కూటమి నేతల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడారు. రాజమహేంద్రవరంలో కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీని వాస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలు ,నాయకులపై ఉందన్నారు. అనంతరం టీడీపీ-జనసేన- బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ రాజమహేంద్రవరం 3వ డివిజన్‌లో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగం గా ఇంటింటి కి వెళ్లి కూటమి మేనిఫెస్టోను ప్రజలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ, జనసేన సిటీ ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు, టీడీపీ రాష్ట్ర కార్యద ర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, తాడే పల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు,మాజీ కార్పొరేటర్ బొమ్మనమైన శ్రీనివాస్, టీడీపీ నాయకుడు జక్కంపూడి అర్జున్, మజ్జి రాంబాబు,మరుకుర్తి రవియాదవ్, టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా పాల్గొన్నారు.

టీడీపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి : గన్నికృష్ణ

టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి టీడీపీ-జనసేన- బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ పిలుపునిచ్చారు. తన నివా సంలో బుధవారం 42వ డివిజన్ బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహిం చారు.సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ ఉప్పులూరి జానకి రామయ్య పాల్గొన్నారు.

పులగుర్తలో వైసీపీకి భారీ షాక్

• వైసీపీ నుంచి టీడీపీలో 200మంది చేరిక

అనపర్తి, మార్చి 20 : అనపర్తి మండలం పులగుర్తలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుమారు 200మంది కార్యకర్తలతో టీడీపీలో చేరారు. గ్రామ వైసీపీలో వైసీపీ నాయకులుగా పేరొందిన వారు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరిని రామకృష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న రామకృ ష్ణారెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చేరిక ల కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ నియోజకవర్గంలో బిక్కవోలు మండలం రంగాపురంలో ప్రారంభమైన చేరికలు పలు గ్రామాల్లో కొనసాగుతున్నాయని మరిన్ని గ్రామాల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరేందుకు రంగం సిద్ధమవుతుందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కష్టపడి న నాయకులను, కార్యకర్తలను పక్కన పెట్టారని ఐదేళ్లుగా అరాచకాలను భరిస్తూ వస్తున్న వారంతా రేపు భవిష్యత్‌లో తమ పరిస్థితి కూడా ఇలానే ఉంటుందని అర్థం చేసుకు న్నారని అన్నారు. గ్రామంలోని వైసీపీ నాయకులు తాతాజీ, శివ, సుబ్బారావు, కృష్ణారావు వంటి నాయకులు కాంగ్రెస్ వాదులని తదనంతరం వైసీపీలో చేరానని అటువంటి వారిని కూడా ఎమ్మెల్యే చిన్న చూపు చూసారని అందుకే వారంతా తన అనుచరులతో టీడీపీలోకి చేరారని అన్నారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్రి శేషారత్నం, సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదానరెడ్డి, తమలంపూడి సుధాకరరెడ్డి, కర్రి వెంకటరా మారెడ్డి, నూతిక బాబూరావు, ఒంటిమి సూర్యప్రకాష్, మా మిడిశెట్టి శ్రీను, పేరిశెట్టి లాలయ్య, జాస్తి రాంబాబు పాల్గొన్నారు.

చంద్రేడులో ఎన్నికల ప్రచారం

రంగంపేట, మార్చి 20: మండలంలోని చంద్రేడు గ్రామంలో ఎన్నికల ప్రచా రంలో భాగంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మీ సూపర్‌సిక్స్ సథకాలు మహాశక్తి కార్యక్రమం ద్వారా పొందే లబ్ధిని వివరిస్తూ మహిళలకు, రైతులకు, గ్రామస్తులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవింద్, నీలపాల త్రిమూర్తులు, వెలుగుబంటి సత్తిబాబు, పూసల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

• రాష్ట్ర పరిశీలకుడు మధుసూధనరావు

బిక్కవోలు, మార్చి 20: జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించా లని రాష్ట్ర పరిశీలకుడు డి.మధుసూధనరావు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికార్లకు సూ చించారు. బుధవారం ఆయన బిక్కవోలు పోలీస్‌స్టేషన్ నుంచి సెట్ కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని సీఎస్, డీవోలకు పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. గత రెండు రోజులు జిల్లాలో ప్రశాంతంగా పది పరీక్షలు నిర్వహించారని ఇదే పద్ధతిలో పరీక్షలు పూర్తయ్యే వరకూ నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీసులు లేకుం డా చూడాలన్నారు. ఈయన వెంట బిక్కవోలు మండల సీఎ స్‌లు పప్పు శ్రీనివాసరెడ్డి, సీహెచ్. శ్రీనివా సరెడ్డి, ఎం.శ్రీనివాస్, సీవీవీ. సత్యనారాయణ, పి.గోపాలకృష్ణ, డీవోలు పాల్గొన్నారు.

వాణిజ్య అవసరాలకు వాడుతున్న గృహ వినియోగ సిలిండర్లు స్వాధీనం



గ్యాస్ సిలిండర్లను పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

రాజమహేంద్రవరం, మార్చి 20(ఆంధ్రజ్యోతి): గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల ను వాణిజ్య అవసరాలకు వాడడం నేర మని విజిలెన్స్ ఎస్పీ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నారాయణపురంలోని రుచి కర్రీ పాయింట్ అండ్ క్యాటరింగ్‌లో బుధవారం తమ సిబ్బంది సోదాలుచేశారన్నారు. వాణిజ్య అవసరా లకు వాడుతున్న గృహవినియోగ 5 సిలిండర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో విజి లెన్స్ సీఐ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లపై చర్యలేవి

• ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఎంపీడీవోలు
• ఆర్వో మాధురికి ఫిర్యాదు చేస్తున్న రామకృష్ణారెడ్డి

అనపర్తి, మార్చి 20: అనపర్తి నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘి స్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలం టీర్లపై చర్యలు చేపట్టాలని అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బుధవారం అనపర్తి ఆర్వో మాదురికి ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో పలు చోట్ల వలంటీర్లు వైసీపీకి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటు న్నారని వారిపై ఎంపీడీవోలకు ఫిర్యాదు చేసినా పట్టించుకో వడం లేదని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపైనా చర్యలు చేపట్టడం లేదని అన్నారు. అనపర్తి మండలం కుతుకులూరు పంచాయతీ కార్యాలయంలో వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. అనపర్తి డీటీగా పనిచేస్తూ అనేక ఆరోపణలు ఎదుర్కొన్న శశిధర్‌కు తిరిగి అనపర్తిలో ఎన్నికల విధు లు ఎలా అప్పగిస్తారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదులు చేస్తున్నామని అయినా పట్టించుకోవడం లేదన్నారు.

పిచ్చుకల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

• రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ కృష్ణప్రియ

దివాన్‌చెరువు, మార్చి 20: పిచ్చుకలను సంరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఏపీ రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ జి. కృష్ణప్రియ అన్నారు. దివాన్‌చెరువులోని రాష్ట్రఅటవీ అకాడమీలో బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆవాసాల సంఖ్య తగ్గిపోవడం, కాలుష్యం, పర్యావరణ విధ్వంసం వంటి కారణా లతో పిచ్చుకల సంఖ్య తగ్గిపోతున్నదని చెప్పారు. పిచ్చుకల ఆవాసాలను సంరక్షించ డానికి, వాటి మనుగ డకు భరోసా ఇవ్వడానికి సమాజం సమిష్టి బాధ్యత స్వీకరిం చాలని కోరారు. తగుచర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తూర్పుకనుమల వైల్డ్‌లైఫ్ సొసై టీ ఆధ్వర్యంలో పాములపై అపోహలను తొలగించే అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. పర్యావ రణంలో పాముల ప్రాముఖ్యతను సొసైటీ ప్రతినిధి మూర్తి పవర్‌పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో ట్రైనీలు, రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సాగులో రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించాలి

రాజానగరం, మార్చి 20 : గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నా లజీ (గైట్)స్వయం ప్రతిపత్తి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండ లంలోని వెలుగుబంద గ్రామంలో బుధవారం కిసాన్ దివాన్ కార్యక్ర మం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రైతులతో కలిసి మాట్లాడు తూ ప్రకృతి సిద్ధంగా లభించే ఎండిన పేడ వర్మి కంపోస్టు వంటి పదార్థాలను ఎరువుగా వినియోగించాలని సూచించారు.

షాపుల మెట్లు తొలగింపులో ఉద్రిక్తత

• అడ్డుకున్న ఆదిరెడ్డి అప్పారావు • ఘటనా స్థలికి చేరుకున్న ఎంపీ భరత్
• ఇరువర్గాలకు సర్దిచెప్పిన పోలీసులు • నిలిచిన తొలగింపు పనులు

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20: రాజమహేంద్రవరం దేవిచౌక్-జాంపేట రోడ్డులోని అల్లూరి సీతారామరాజు విగ్రహం సమీపంలో షాపుల మెట్ల వద్ద ఉన్న ఫుట్ పాత్‌లను ఖాళీ చేసేందుకు మెట్లను తొలగించేందుకు నగరపాలక సంస్థ జేసీబీతో ప్రయత్నించగా దానిని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అడ్డుకున్నారు. ఫుట్‌పాత్ ఖాళీ పేరుతో షాపుల మెట్లను తొలగిస్తున్నారని స్థానిక వ్యాపారులు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆదిరెడ్డి అప్పారావు సంఘటన స్థలానికి చేరుకుని అడ్డుకున్నారు. ఎంపీ భరత్ రామ్ ఈ ప్రాంతంలో పర్యటించారని తాము ఎవ్వరు స్పందించకపో వడంతో మాపై కక్షగట్టి ఫుట్ పాత్‌ల ఖాళీ పేరుతో షాపుల మెట్లు తొలగిస్తున్నా రని చెప్పారు. ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా షాపుల మెట్లు, ఫుట్ పాత్‌లను ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. అదే సమయంలో ఎంపీ మార్గాని భరత్ రామ్ అక్కడకు చేరుకోవడంతో ఇదంతా మీ నిర్వాకమేనని ఆదిరెడ్డి మండిపడ్డారు. ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో టీడీపీ, వైసీపీ నేతలు అక్కడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న త్రీటౌన్ వన్‌టౌన్ పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పారు. అక్కడ నుంచి టీడీపీ-వైసీపీ నాయకులు వెళ్లిపోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు నగరపాలక సంస్థ కమిషనర్ దినేష్ కుమార్‌ను కలిసి ఎటు వంటి నోటీసులు జారీ చేయకుండా తొలగింపు చర్యలు కరెక్ట్ కాదని చెప్పారు.

నోటి ఆరోగ్యంపై అవగాహన

సీతానగరం, మార్చి 20: ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సీతాన గరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డా. ఏసురాణి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నోటి ఆరోగ్యం గు రించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓపీ వెంకటరత్నం ఎంపీహెచ్‌ఈవో యార్రా సుబ్బారాయుడు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

'మానవ అక్రమ రవాణా అరికట్టాలి'

రాజానగరం, మార్చి 20 : మానవ అక్రమ రవాణాను నిరోధించడం అందరి బాధ్యతగా గుర్తించాలని ప్రజ్వల (ఏపీ అండ్ తెలంగాణ)సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ కె.బల రామకృష్ణ సూచించారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ (హైదరాబాద్)రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మనుషుల అక్రమ రవా ణాకు, లైగింక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిశు సంక్షేమశాఖ, పోలీస్, విద్య, న్యాయశాఖలు సమన్వయంతో ఇప్పటివరకు 28,200 మంది అమ్మాయిలు, మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించామన్నారు. ఏపీఎం కర్రి హేమ నాగలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. స్థానిక ఎంఈవో ఎం.రామన్నదొర మా ట్లాడుతూ మనుషుల అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద నేరంగా మారిందన్నారు. ప్రధానంగా ఉద్యోగం, సినిమాల్లో అవకాశాల ఎరతో మోసంచేసి విదేశాలకు విక్ర యిస్తున్నారన్నారు. దీనిపై ప్రతి మహిళా తమ పరిధిలో వారందరికి అవగాహన కల్పించి, రక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ శివ, సుప్రియ, బి.రాజయ్య, దొర, లోవకుమారి, జి.నాగరాజు, పద్మారావు, కన్నబ్బాయి, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

జనార్దనస్వామి కల్యాణోత్సవం



కడియంలో జనార్ధనస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కడియం, మార్చి 20: కడియంలో శ్రీభూనీళా సమేత జనార్ధనస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి స్వామి వారికి పంచామృతాభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, సర్వద ర్శనం, జనార్ధనస్వామిని పెళ్లి కుమారుని చేయుట, అంకురార్పణ, తదితర పూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. స్వామి వారి గ్రామోత్సవం, సాయంత్రం రథోత్సవం నిర్వహిం చారు. వల్లూరు వాస్తవ్యులు, ఆగమ పండిట్ ఖండవిల్లి సత్యప్రసాద్ వేదమంత్రోచ్చారణల మధ్య జనార్ధనస్వామి కళ్యాణోత్సవం జరిగింది. ఆలయ కార్యనిర్వాహణ అధికారి వివి శ్రీనివాసరావు, వంశపారంపర్య అర్చకులు వేదాంతం కృష్ణమాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

బిక్కవోలు, మార్చి 20: బలభద్రపురం వెలంపేటలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయ ణరెడ్డి పాల్గొన్నారు. ఆయన ఈసందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి పూర్ణా హుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

72వ విశిష్ట అద్వైతపండిత సభలు ప్రారంభం

కోరుకొండ, మార్చి20: కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి క ల్యాణ మహోత్సవాలు సందర్భంగా స్థానిక రంగరాజ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పరమహంస పరివ్రాజుకులు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి మంగళా శాసనా లతో పరాసర లక్ష్మీనరసింహభట్టర్‌స్వామి, రంగరాజ భట్టర్‌స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ట్రస్టు, శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం 72 పండిత సభలు ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా సేవాకాలం, తీర్థగోష్టి, రామానుజ విజయ ధ్వజారోహణ, తిరువీధి ఉత్సవం జరిగాయి. అనంతరం ఉభయ వేదాంత పండి తులు పరాసర లక్ష్మీనరసింహభట్టర్ అధ్యక్షతన పండిత సభలు ప్రారంభమయ్యాయి. 5రోజులుపాటు ఈ పండిత సభలు ఉద యం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30వరకు సాయంత్రం 4నుంచి 7.30 వరకు జరుగుతాయన్నారు. ఈపండిత సభల్లో శ్రీ వైష్ణవ సాంప్రదాయం, శృతి, స్మృతి, ఇతిహాస, పురాణ, భగవద్గీత,బ్రహ్మ సూత్రాలు, ఆళ్వారుల దివ్యప్రబంధములులోని అంశాలను ఉపన్యసిస్తారని పండితులు పేర్కొన్నారు.

రెడ్డి పంతుల సత్రంలో అన్నదానం ప్రారంభం

కోరుకొండ, మార్చి20: శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యక ల్యాణ మహోత్సవాలను తిలకించేందుకకు వచ్చే వేలాది మంది భక్తులకు బుధవారం ఉదయం, సాయంత్రం స్థానిక మిరియాల వెంకటరెడ్డి పంతులు ధర్మసత్రంలో అన్నప్రసాదాలు అందజేశారు. 5రోజులు పాటు భక్తులందరికీ అన్నప్రసాదాలు అందజేస్తామని సత్రం ఈవో పాటి సత్యనారాయణ తెలిపారు. మొదటిరోజు సు మారు 30వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.

జాంపేట మార్కెట్‌లో లాటరీ రద్దు చేయాలి

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20: జాంపేట చేపల మార్కె ట్‌లో జాగాలు కేటాయింపుల కోసం నిర్వహించిన లాటరీ విధానం తక్షణమే రద్దుచేయాలని చేపల వర్తక సంఘం అధ్యక్షుడు ఏ.కోటే శ్వరావు, నక్కా నాగమ్మ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుమారు 40 ఏళ్ళుపైబడి వ్యాపారాలు చేసుకుంటున్న తామంతా నగరపాలక సంస్థకు ఆశీలు, పన్నులు చెల్లిస్తున్నామన్నారు. మా ర్కెట్‌కు సంబంధంలేదని మహిళలను లక్ష్మణరావు అతని భార్య లక్ష్మి కలిసి మార్కెట్‌లో జాగాలు ఇప్పి స్తామని రెచ్చగొట్టి ఎప్పటి నుంచో వ్యాపారాలు చేసుకుంటున్న తమపై దౌర్జన్యాలు చేస్తున్నా రని చెప్పారు. అధికార పార్టీ నాయకుల అండతో లక్ష్మణరావు మార్కెట్‌లో అరాచకం చేస్తున్నాడన్నారు. సమావేశంలో రమేష్, నక్కా శ్రీనమ్మ, సిహెచ్.సత్యనారాయణ, ఎల్లయ్య, కే.అశోక్, రమ ణమ్మ, చిన్నారి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో థీమెటిక్ ఎగ్జిబిషన్

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 20 : రాజమహేంద్రవరం లోని లేపాక్షి హ్యాండీ క్రాఫ్ట్ ఎంపోరియంలో థీమెటిక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు లేపాక్షి నగర మేనేజర్ జి.మోనిక తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకూ ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక వస్తువులు, వైట్ ఉడ్ వస్తువులు, ఏలూరు కార్పెట్స్, కళంకారి ఐటమ్స్‌తో పాటు హస్తకళా వస్తువులు, చేనేత వస్త్రాలు లభిస్తాయని తెలిపారు.

సెంట్రల్ లైటింగ్ ఎందుకు తొలగించారు

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 20 : రాజమహేంద్రవరం మెయిన్ రోడ్డులో ఆరు నెలల కిందట ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఎందుకు తొలగించారో నగరపాలక సంస్థ అధికారులు సమాధానం చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డి మాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన వి డుదల చేశారు. నగరపాలక సంస్థ అధికారులు కనీసం ముందు చూపులేకుండా వ్యవహరించడం దారుణమన్నారు.

బెంగళూరుకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 20 : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం విద్యార్థులు బు ధవారం బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ కు క్షేత్రస్థాయి పర్యటన (ఎడ్యుకేషనల్ టూర్) నిమిత్తం బయలు దేరి వెళ్లారు. 70మంది విద్యార్థులతో కూడిన బృందం బుధవారం నుంచి 23వ తేదీ వరకూ క్షేత్రస్థాయి పర్యటన జరపనుంది. కళా శాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ దేశంలోనే అ త్యున్నతమైన పరిశోధనా కేంద్రానికి విద్యార్థులు క్షేత్రస్థాయి పర్య టనకు వెళ్లడం గర్వకారణమన్నారు. రసాయనశాస్త్ర విభాగాధిపతి డి.శ్రీనివాస్, జాకబ్, శ్రీధర్, సురేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

పది పరీక్షలకు పది మంది గైర్హాజరు

బిక్కవోలు, మార్చి 20: మండలంలో జరుగుతున్న పదో తరగ తి పరీక్షలకు మూడో రోజైన బుధవారం జరిగిన ఇంగ్లీషు పరీక్షల కు పది మంది విద్యార్థులు హాజరుకాలేదని ఎంఈవో సత్యనారా యణ తెలిపారు. 586 మంది విద్యార్థులు హాజరు కావాల్సి వుండ గా బిక్కవోలు నుంచి ఐదుగురు, ఇళ్లపల్లి నుంచి ఒకరు, పందల పాక బి సెంటర్‌నుంచి నలుగురు హాజరు కాలేదన్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (గురు) సా.6.22
సహరి(శుక్ర) ఉ.4.45

ఎండా కాలమ్

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమండ్రి	33.0	21.0



నమో..నారసింహాయ..

కోరుకొండ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.. పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామిని దర్శించుకుంటున్నారు. బుధవారం మధ్యాహ్నం స్వామి రథోత్సవం సాగింది.. పెద్ద ఎత్తున భక్తజనం హాజరై రథం వెంట కదిలారు.. ఓం నమో నారసింహాయ నినాదాలతో కోరుకొండ గ్రామం దద్దరిల్లింది.. రాత్రికి నరసన్న కల్యాణం వేడుకగా జరిపారు. పండితుల వేద మంత్రోశ్చరణల మధ్య కన్నుల పండువగా సాగింది.. చిత్రంలో కల్యాణోత్సవానికి ముస్తాబైన స్వామి అమ్మవారు.. - 8లో



ఆర్వో దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఆదిరెడ్డి వాసు తదితరులు

వలంటీర్లతో ఎంపీ చీకటి ఒప్పందం

టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20 : రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ నగరంలో వలంటీర్లతో రహస్య సమావేశం నిర్వహించి చీకటి ఒప్పందాలు చేస్తున్నాడని టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం దేవిచౌక్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా భరత్ రామ్ నగరంలో వలంటీర్లతో రహస్య సమావేశాలు నిర్వహించి వలంటీర్లు రాజీనామా చేసి.. వైసీపీ తరపున ఏజెంట్లుగా పనిచేయండని ఒత్తిడి చేస్తున్నాడని చెప్పారు. వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని మెరుగైన జీతాలు ఇస్తామని తమ నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఎప్పుడో చెప్పారన్నారు. భరత్ రామ్ తమను తప్పుడు దారికి వాడుకుంటున్నాడని వలంటీర్లే చెప్పారన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవి వరప్రసాద్, టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్ , తెలుగు యువత నాయకుడు యిన్నమూరి దీపు, ఉర్లంకల లోకేశ్, ఉప్పులూరి జానకిరామయ్య, ఛాన్ బాషా, మాలే విజయలక్ష్మి, ద్వారా పార్వతి సుందరి, తురకల నిర్మల, టీ బాబి, అహ్మద్, బషీర్, కరగాని వేణు, సాల్మన్ రాజు, మీసాల నాగమణి, బేసరి చిన్ని, సలాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు..

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20: ఎంపీ మార్గాని భరత్ రామ్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఓటర్లను ప్రలోభపెడుతున్నాడని టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎన్నికల ఆర్వో దినేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆర్వోను కలిసి పిర్యాదు అందించారు. ఈనెల 19న వలంటీర్లతో నగరంలో ఓటర్లకు చీరలు పంపిణీ చేయించారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని దానికి సంబంధించిన ఆడియోక్లిప్ పెన్ డ్రైవ్‌ను ఆర్వోకు అందించారు. భరత్ రామ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆర్వో స్పందించి విచారణ జరిపి 48 గంటల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ ను కలిసిన వారిలో జనసేన సిటీ ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణి, బీజేపీ నాయకులు బూరా రామచంద్రరావు, కురగంటి సతీష్ ఉన్నారు.



గౌరీపట్నంలో పాదయాత్ర ప్రారంభించిన గోపాలపురం నియోజకవర్గ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

టీడీపీ గెలవాలని సంకల్ప యాత్ర

గౌరీపట్నం టూ ద్వారకాతిరుమలకు పాదయాత్ర

దేవరపల్లి/గోపాలపురం మార్చి 20 : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడాలని గోపాలపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మద్ది పాటి వెంకట్రాజు అన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నం దైవసన్నిధి నుంచి ద్వారకాతిరుమల చినవెంకన్న దేవస్థానం వరకు టీడీపీ విజయం సాధించాలని కోరుతూ సుమారు 80 కిలోమీటర్ల మేర బుధవారం నుంచి సంకల్ప యాత్ర ప్రారంభించారు. గౌరీపట్నం కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మేరీమాత ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హించి బుధవారం పాదయాత్ర ఆరం భించారు. నిర్మలగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ జాన్‌పీటర్ మద్దిపాటికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తొలిరోజు గౌరీపట్నం దుద్దుకూరు, చెరుకుమిల్లి, చిట్యాల, పెద్దాపురం,వేళ్లచింతలగూడెం, గోపాలపురం, వాదాలకుంట మీదుగా సాగిన సంకల్ప యాత్ర బుధవారం సాయంత్రానికి వాదాల కుంట చేరుకుంది. తొలిరోజు 19.1 కిలోమీటరు మేర పాదయాత్ర చేశారు. రెండో రోజు వాదాలకుంట నుంచి పాదయాత్ర ఆరుగ్రామాల మీదుగా 22.3 కిలోమీటర్లు సాగి రాత్రి అనంతపల్లి చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు సువర్ణ రాజు, మండల టీడీపీ అధ్యక్షుడు ఆండ్రూ అనీల్, టీడీపీ నాయకులు గన్నమని హరికృష్ణ, ముళ్ళపూడి దొరాజీ, పెను మత్స సుబ్బరాజు, ముళ్ళపూడి సత్యనారాయణ, సుబ్బారావు, ఆండ్రూ వెంకటేశ్వరరావు, ఆండ్రూ సత్తిరాజు, కాకర్ల రామతులసి, బళ్ళా సూర్యచక్రం, బీజేపీ నాయకులు కాట్రగడ్డ రవీంద్ర జనసేన నాయకురాలు వేణుమాధవి తదితరులు పాల్గొన్నారు.

కురిసింది వాన..



రాజమహేంద్రవరం, మార్చి 20(ఆంధ్రజ్యోతి)/పెరవలి/ నిడదవోలు /కొవ్వూరు : అల్పపీడన ద్రోణి ప్రభావం.. వాతావరణ మార్పులతో జిల్లాలో బుధవారం ఆకాశం మేఘావృతమై వాతావరణం ఒక్కసారిగా చల్లబడి భారీ వర్షం కురిసింది. వారం పది రోజులుగా వేసవిని తలపించేలా ఎండలు ఎక్కువగా కాస్తుండడంతో ప్రజానీకం తీవ్ర ఆపసోపాలకు గురయ్యారు. బుధవారం సాయంత్రం నుంచి చలిగాలి వీయడంతో పాటు వాతావరణం బాగా చల్లబడింది. మంగళవారం కడియం, రాజమహేంద్రవరం రూరల్‌లో కొద్ది వర్షపాతం నమోదు కాగా, రాజమహేంద్రవరం, ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరుగా వర్షం పడింది. ఈ వర్షాల వల్ల రబీ పంటకు ఏ మాత్రం నష్టం లేదని అధికారులు తెలిపారు.ప్రస్తుతం 800 హెక్టార్లలో వరికోతలు పూర్తయ్యాయని..పొట్టమీద ఉన్న వరికి నష్టం లేదని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు తెలిపారు. భారీ వర్షం కురిసినప్పటికి ఎటువంటి గాలులు వీయకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

ఏదీ లెక్క!



సెన్సెస్.. సస్పెన్స్

- నేటికీ తేలని కులగణన
- అంతా సర్కారు ఆర్భాటమే
- పరుగులు పెట్టించి సర్వే మూలకు
- ఎందుకు చేశారనేది అనుమానం
- లెక్కలు చెప్పాలని డిమాండ్
- అయినా పట్టని ప్రభుత్వం
- ఎన్నికల వేళ ఇదో జగన్మాయ

వైసీపీ నాయకులు చెప్పేవన్నీ గాలి మాటలే.. అంతంటారు.. ఇంతంటారు.. చివరికి ఎటూ తేల్చ కుండా వదిలేస్తారు.. ఇటువంటి ఘటనలు కోకొ ల్లలు.. దీనికి కులగణన కూడా ఒక ఉదాహరణ.. గతేడాది నవంబరు 17న సచివాలయ ఉద్యోగులను కులగణనకు ఉరుకులు.. పరుగులు పెట్టించారు.. తీరా చూస్తే నేటికీ లెక్క తేల్చలేదు.. ఏ వర్గం ఎంతనేది చెప్పకుండా దాచేశారు.. ఎన్నికల వేళ లెక్కలు విడుదల చేయకపోవడంపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు...

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

కులగణన సర్వే చేశారు..ఎన్నికల ముందే ప్రకటిస్తామన్నారు..కులాల వారీ లెక్కలతో పాటు వారి ఆర్థిక పరిస్థితులు సేకరించారు.. నవంబరు 17న రాజమహేంద్రవరంలో ఆరు జిల్లాల మీటింగ్ పెట్టి కులగణన వల్ల వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రకటించారు.రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. ఇక ఎలా ప్రకటి స్తారు అని సమాజంలోని అనేక వర్గాల ప్రజలు, ముఖ్య ంగా బీసీ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. బీహార్‌లో కులగణన చేసి వివరాలు ప్రకటించారు. రాష్ట్రంలో మాత్రం వైసీపీ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గా లను ఉద్ధరించడం కోసం సాహసం చేసి కులగ ణన చేపట్టినట్టు గొప్పగా చెప్పుకుంది. కానీ సర్వే పూర్తయినా వివరాలు ప్రకటించకుండా దాచేసింది. దీనిపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

టీడీపీ చేస్తానంటే..

తెలుగుదేశం పార్టీ తాము అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే అధికార వైసీపీ ప్రభుత్వం అనూహ్యంగా కులగణన ప్రస్తావన తెరపైకి తెచ్చి సర్వే కూడా నిర్వహించింది. రాష్ట్రంలో అట్టడుగున ఉన్న కులాలకు గుర్తింపు తేవడానికి సీఎం జగన్ కులగణనకు శ్రీకారం చుట్టారని వైసీపీ నేతలు గొప్పగా చెప్పుకున్నారు. అయితే ఇవన్నీ గాలిమాటలేనని తేలిపోయాయి. 1872లో కులగణన జరిగింది.. తర్వాత 1901, 1911,1921, 1931లో కూడా జరిగిందని కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కులగణన మానేసి జనగణన మాత్రమే చేస్తున్నారని వైసీపీ నేతలు అప్పట్లో వాపోయారు. రాష్ట్రంలో 723 కులాలు ఉన్నాయని వారి వివరాలు తెలిస్తే మేలు చేయవచ్చనేది వైసీపీ నేతల వాదన. ఈ మేరకు సచివాలయ ఉద్యోగులతో సర్వే చేయించారు. మొత్తం గడువు పేరుతో పరుగులు పెట్టించారు. తీరా చూస్తే అంతా అయినా తరువాత కులగణన ఊసే ఎత్తకపోవడం గమనార్హం.

తేలని లెక్క.. వర్గాలకు దగా..

జిల్లాలో సుమారు 20 లక్షల మంది జనాభా ఉన్నారు. 16,05,762 మంది మంది ఓటర్లు ఉన్నారు. కులగణన పూర్తయితే అన్ని సామాజిక వర్గాల వివరాలు వస్తాయని.. వాటి ఆధారంగా తమ హక్కుల కోసం పోరాడవచ్చని ఎదురు చూశారు. అయితే అధికార వైసీపీ దగా చేసింది. ఈ లెక్కల్లో బీసీల జనాభా ఎక్కువ ఉంటుందని, ఇంకా కొన్ని సామాజిక వర్గాల జనాభా కూడా ప్రస్తుతం రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తున్న లెక్కల కంటే ఎక్కువ ఉంటుందని అందరూ భావించారు. అయితే అధికార వైసీపీ ప్రభుత్వం మాత్రం లెక్క తేలనీయలేదు. దీంతో కొన్ని నియోజకవర్గాల్లో సీట్లకు ఇబ్బంది కలుగుతుందని, ఎన్నికల ముందు ఎక్కువ జనం ఉన్న సామాజిక వర్గాలు అనేక డిమాండ్లు పెడతాయని భయంతో వైసీపీ ప్రభుత్వం లెక్కలు బయటకు రాకుండా ఆపేసిం దనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో వైసీపీ ఒక సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి కూడా ఈ లెక్కలు దాచేసినట్టు విమర్శలు ఉన్నాయి. కేవలం ఎన్నికల కోసమే కులగణ ఎత్తుగడ ఆదరాబాదరా తెచ్చారని, కులగణన చేసిన తర్వాత ఏమైనా ఇబ్బందులు ఉంటాయని భయపడిన వైసీపీ లెక్కలు తేల్చకుండా తొక్కేసిందే ఆవేదన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల్లో ఉంది. 2011 తర్వాత జనాభా లెక్కలు కూడా జరగలేదు.అందువల్ల ఎస్సీ ఎస్టీ వర్గాల్లో పెరిగిన జనాభా లెక్కలు కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం. తమను వైసీపీ మోసం చేసిందనే బాధ అన్ని వర్గాల్లో ఉంది.

తొలి సమావేశం ఇక్కడే..

ఆంధ్రప్రదేశ్‌లో కులగణన మీద వివిధ వర్గాలు , బీసీనేతల అభిప్రాయాలు ,సూచనలు, సలహాలు తీసుకోవడం కోసం గత ఏడాది నవంబరు 17న రాజమహేంద్రవరంలోని మంజీరా హోటల్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలోని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోని ఆరు జిల్లాల పరిధిలో తొలి సమావేశం పెట్టారు. ఆరు జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు, మంత్రులు వస్తారని విస్తృతంగా ప్రచారం చేశారు. జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత ఆధ్వర్యంలో అధికారికంగా సమావేశం జరిగింది. ఈ సభకు కేవలం మంత్రి వేణు, ఎంపీ భరత్, పీడీఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు తప్ప ముఖ్యులెవరూ హాజరు కాలేదు.ఓ ఎమ్మెల్యే వచ్చినా మౌనంగా ఉండి వెళ్లిపోయారు.అపుడే ఈ కులగణన కేవలం ఎన్నికల హడావిడి మాత్రమేనని చాలా మంది ఆరోపించారు. అలానే అయింది.

ప్రచార అనుమతులకు సువిధా పోర్టల్

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



నమూనా ఈవీఎం పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 20: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సువిధా హెల్ప్ డెస్క్, నమూనా ఈవీఎం పనితీరును జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కే.మాధవీలత పరిశీలించారు.కలెక్టరేట్‌లో బుధవారం సువిధా డెస్క్‌లో అందించే సేవలపై ఆరాతీశారు. ఈవీఎం పనితీరును అధికారులను అడిగితెలుసుకున్నారు. రాజకీయ పార్టీలకు, పోటీలో ఉండే అభ్యర్థులకు అందజేసే సేవలు, యాప్‌లో అనుమతిని ఏవిధంగా అప్‌లోడ్ చేయాలి తదితర సూచనలపై డ్యూటీలో ఉన్న సిబ్బంది నుంచి సమాచారం తెలుసుకున్నారు. సువిధా యాప్‌లో డేటా ఎంట్రీ నమోదు చేయడం, దరఖాస్తుల స్వీకరణ , అందచేయవలసిన ధ్రువపత్రాలు , నామినేషను దాఖలు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారానికి కావాల్సిన అనుమతులన్నీ సువిధ పోర్టల్ ద్వారా తీసుకోవాలని తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థులు ముందుగా రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే సువిధాలో వాటిని పరిశీలించిన ఆర్వో సహేతుక విధానంలో వాటికి అనుమతులు జారీ చేస్తారన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా సువిధాలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

మోరంపూడి జంక్షన్‌లో ట్రాఫిక్ మళ్లింపు

హైవేపై వెళ్లే వాహనాలకు వర్తించదు : ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, మార్చి 20(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం మోరంపూడి కూడలిలో ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నిమిత్తం గురువారం (నేడు) నుంచి 15 రోజుల పాటు ట్రాఫిక్‌ని మళ్లిస్తున్నామని ఎస్పీ జగదీశ్ తెలిపారు. నామవరం నుంచి మోరంపూడి సెంటర్ గుండా నగరంలోకి వచ్చే వాహనాలు సాయినగర్ దుర్గాదేవి దేవాలయం వద్ద కుడి వైపునకు తిరిగి గాదాలమ్మనగర్ రోడ్ మీదుగా అప్సర లాడ్జి వద్ద జాతీయ రహదారిపైకి రావాలన్నారు. హుకుంపేట సెంటరుకు సాయినగర్ దుర్గాదేవి గుడి ఎదురుగా ఉన్న రోడ్ ద్వారా గంగిరెడ్ల కాలనీ గుండా వెళ్లాలన్నారు. నామవరం నుంచి వచ్చే భారీ వాహనాలు సాయినగర్ హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న రోడ్‌లో గాదాలమ్మ రోడ్డు మీదుగా జాతీయ రహదారికి చేరుకోవాలని చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్ వైపు నుంచి నామవరం వెళ్లాల్సిన వాహనాలు వీఎల్‌పురం వినాయకుడి గుడి రోడ్డు గుండా రైతు బజార్ సెంటర్, కవలగొయ్యి, నేషనల్ హైవే, నిమ్మకాయల మార్కెట్ రోడ్(గాదాలమ్మ గుడి రోడ్) మీదుగా ప్రయాణించాలన్నారు. జాతీయ రహదారిపై నేరుగా విశాఖపట్నం-విజయవాడ, విజయవాడ నుంచి విశాఖ వైపు ప్రయాణించే వాహనాలకు ఈ ట్రాఫిక్ మళ్లింపు వర్తించదని ట్రాఫిక్ డీఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోళ్లు

రబీలో 3.20 లక్షల ధాన్య సేకరణ లక్ష్యం : కలెక్టర్

రాజమహేంద్రవరం రూరల్ మార్చి 20 : జిల్లాలో 2023-24 రబీ సీజనులో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ పేర్కొన్నారు. రబీ సీజనుకు సంబంధించి ధాన్యం సేకరణపై రెవెన్యూ, పౌరసరఫరాల, వ్యవసాయ, సహకార, తూనికలు కొలతలు, రవాణా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కాస్టోడియన్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రబీ సీజనులో 3.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 231 కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి ఆ మేరకు కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. 57,313 మంది రైతులు 1,31,159 ఎకరాల్లో వరి పంట ఈ క్రాప్ నమోదు చేశారని జేసీ తేజ్‌భరత్ తెలిపారు. ధాన్యం సేకరణకు 2,310 మంది హమాలీలను, 355 వాహనాలను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సబ్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

గత డీసీహెచ్‌ఎస్ రమేష్‌కిశోర్‌పై విచారణ 8

అరచేతిలో... ప్రమాదం



ఎన్నికల వేళ సోషల్ మీడియాతో బహుపరాక్

- ఎన్నికల వేళ వేళాకోళం వద్దు
- ఇష్టానుసారం పోస్టులు పెడితే జైలుకే
- అనవసర పోస్ట్‌లు షేర్ చేసినా ఇబ్బందే
- వదంతులు, ట్రోలింగ్‌లు వ్యాప్తి చేయవద్దు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే నేరం
- సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా
- జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

సెల్‌ఫోన్ వల్ల ప్రపంచం కళ్ల ముంగిటకు వచ్చిందని సంబుర పడాలో.. అదే ఉపకరణం వల్ల జీవితాలు గాడి తప్పుతున్నాయని బాధపడాలో తెలియని సందిగ్ధం. ప్రాణాలు మింగేసే స్థాయికి సోషల్ మీడియా ప్రభావం పెరిగిపోవడం మేధావులను సైతం ఆం దోళనలోకి నెట్టేస్తోంది.ఈ క్రమంలో ఎన్నికల వేళ సెల్‌ఫోన్‌తో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా లేకపోతే మాత్రం తీవ్ర పరిణామాలకు స్వాగతం పలికినట్లే. ఇష్టానుసారం పోస్ట్ పెట్టేస్తాం.. మంచీచెడుతో మాకేం పని? షేర్ చేసేస్తాం.. బొటన వేలే కదా లైక్ కొట్టేస్తాం అంటే మాత్రం కటకటాల్లోకి నెట్టేయడానికి పోలీసులు 'సిద్ధం'గా ఉన్నారు. పౌరులుగా బాధ్యతాయుతంగా ప్రవ ర్తించాలని.. ఎన్నికల వేళ ఆ తీరు మరింత అవసరమని గుర్తు చేస్తున్నారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

ఒక్క క్లిక్‌తో కటకటాల్లోకి..?

సెల్‌ఫోన్‌లు వచ్చిన కొత్తలో సమాచారం కోసం, ఫొటోలు తీసుకోవడానికి ఉపయోగించేవారు. పెద్దగా ఇబ్బందులూ ఉండేవి కావు. కానీ రానురాను సాంకేతికత అభివృద్ధి చెంది వాట్సప్,ఫేస్‌బుక్, ట్విట్టర్(ఎక్స్), ఇన్‌స్టాగ్రాం వంటి రకరకాల సోషల్ మీడియా ప్లాట్ ఫాంలు అందుబాటులోకి వచ్చాయి. అయితే వాటి ద్వారా ఉపయోగం ఎంత ఉందో.. అంతకంటే ఎక్కువ ప్రమా దం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల ప్రవర్తనా నియమావళి-2024 అమల్లోకి వచ్చింది. ముఖ్యంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై సైబర్ క్రైం పోలీసులు, నిఘా వర్గాలు, దర్యాప్తు బృందాలు, సీబీఐ, సీఐడీ, ఈడీ, ఆర్ఏడబ్ల్యు(రా) వంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు గట్టిగా దృష్టి సారించాయి. తేడా వస్తే పోస్ట్ పెట్టిన వారితో పాటు షేర్ చేసిన వాళ్లనూ జైలుకు పంపించడానికి సిద్ధంగా ఉన్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఉద్దేశంతో లేదా పరోక్షంగా కారణం అయ్యే విధంగానో క్లిక్ మనిపిస్తే తక్షణ చర్యలు తీసుకోవడానికి అధునాతన సాంకేతికత, వెయ్యి కళ్లతో రేయింబవళ్లు వేచి చూస్తున్నాయి. ట్రోలింగ్‌లను, వదంతులు, తప్పుడు వార్తలు, కథనాలు వ్యాప్తి చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో అడ్మిన్లు కచ్చితంగా బాధ్యతాయుతంగా ఉండాలి. గ్రూప్‌లోని ప్రతి సభ్యుడూ తప్పకుండా అడ్మిన్‌కి తెలిసిన/ పరిచయస్తులు అయి ఉండాలి. ప్రతి పోస్టుకు అడ్మినే బాధ్యత వహించాలి.ఒకవేళ అభ్యంతరకర వదంతులను గ్రూపులో లేదా వ్యక్తిగతంగా పోస్టు/షేర్ చేస్తే వెంటనే బాధ్యత కలిగిన పౌరుడిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పోలీసులు రకరకాల ప్రశ్నలతో ఇబ్బందులకు గురిచేస్తారేమోననే సందేహం విడనాడాలి. అభ్యంతరకరంగా ప్రవర్తించిన సభ్యులను గ్రూప్ నుంచి తొలగించాలని లేకపోతే అడ్మిన్‌పై చర్యలు తప్పవు. విద్వేషాలు రేకెత్తించే, అల్లర్లకు కారణమయ్యేవి, తప్పుడు, తెలియని సమాచారం, వర్గపోరు, శాంతిభద్రతల విఘాతానికి దారితీసేవి,మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు, తప్పుదారి పట్టించే సమాచారం వంటివి పోస్ట్, షేర్ చేయరాదు.

చిక్కామా శిక్ష తప్పదు..

ఒకవేళ అడ్మిన్ వివాదాస్పద పోస్టు పెడితే ఐటీ యాక్ట్‌తో పాటు ఐపీసీ సెక్షన్ 153(ఏ) ప్రకారం 5ఏళ్ల వరకూ జైలు శిక్షకు గురయ్యే అవకాశం ఉంది. ఆన్ లైన్‌లో వేధింపులు, సోషల్ మాడియాలో ట్రోలింగ్‌లు చేస్తే ఐటీ చట్టంలోని సెక్షన్ 67 ప్రకారం జైలుకు వెళ్లడానికి సిద్ధపడాలి. ఉద్దేశపూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా వేధించడం, ఆదేపనిగా సంప్రదించడం, దూషించడం, అవమానించడం చేస్తే ఐపీసీ సెక్షన్ 354 ప్రకారం గరిష్ఠంగా ఐదేళ్ల వరకూ శిక్ష పడొచ్చు. ఎన్నికల వేళ చట్టాలను మరింత పటిష్టంగా అమలు చేస్తుండడంతో తప్పించుకొనే అవకాశమే ఉండదని గుర్తుంచుకోవాలి. ఎలా దొరుకుతాం అనే సందేహాన్ని పక్కన పెడితే చిక్కులు తప్పుతాయి.అధునాతన సాంకేతికతతో ఐపీ అడ్రసుల ఆధారంగా ఏ సెల్‌ఫోన్ నుంచి ఎప్పుడు పోస్ట్ చేశారు, ఎవరు ఎప్పుడు షేర్ చేశారనే విషయాలు పోలీసులు పట్టేస్తారు. నేరస్తులను కటకటాల్లోకి నెట్టేస్తారు.

కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ



ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. సోషల్ మీడియాపై మరింత దృష్టి సారించాం. ప్రతిక్షణం గమనిస్తూ ఉంటున్నాం. సామాన్యులను లక్ష్యంగా చేసుకొని లేదా అశాంతి రేకెత్తే విధంగా, అసభ్యకర, రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, షేర్ చేయడం, ట్రోలింగ్‌లు వంటి వాటిని తీవ్రంగా పరిగణిస్తాం. సైబర్ బుల్లి షీట్లు తెరుస్తాం. చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి. ఏదైనా ఇబ్బందికర పోస్టులపై సమాచారం ఉంటే పోలీసులకు అందించాలి. వారి వివరాలను అవసరమైతే గోప్యంగా ఉంచుతాం.

అప్రమత్తంగా ఉండాల్సిందే..

సోషల్ మీడి యా ప్లాట్‌ఫాంలను ఎక్కువగా ఉపయోగించే వారిలో 46 రకాల హానికరమైన ప్రభావాలు శరీరంపై ప్రతి కూలంగా పనిచేస్తాయని సిడ్నీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ వెల్లడించింది. ఉద్యోగంలో పనితీరు, విద్యా సామర్థ్యం, కుటుంబ బాంధవ్యాలపై ప్రతికూల పభావం చూపుతుందని, ఆర్థికంగానూ ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు వస్తాయని తెలిపింది. ఈ సమస్యలతో ఆం దోళన పెరగడం,ఒత్తిడికి గురికావడం, ఆత్మహత్యలవైపు పరిస్థితులు దారితీయడం తదితర రుగ్మతల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో వీడియోలు, ఫొటోలు పోస్ట్/షేర్ చేసే ముందు చాలా అప్రమత్తంగా ఉండాలి. ఇప్పుడు ఆన్‌లైన్‌లో మార్ఫింగ్ చేసే యాప్‌లు కోకొల్లలుగా లభ్యమవుతున్నాయి. పెద్దగా చదువుకోకపోయినా ఎడిటింగ్ యాప్‌ల ద్వారా మార్ఫింగ్‌లు చేసి పోస్ట్‌లు పెడుతున్నారు. సైబర్ నేరాలు చేసే వాళ్లలో 90 శాతం మంది పదో తరగతి కూడా పాస్ కానివాళ్లే ఉంటున్నారని.. వాళ్లు పీజీలు చేసిన వారినీ బురిడీ కొట్టిస్తున్నా రనే భయంకరమైన వాస్తవాలను పలు నివేదికలు బయట పెడుతున్నాయి. వ్యక్తిగత ఫోన్ నెంబర్లను సోషల్ మీడియా ద్వారా షేర్ చేయకపోవడమే మంచిది.ఇంటి అడ్రస్‌ని పెట్టడం, నేరపూరిత సమాచారాన్ని పోస్ట్ లేదా షేర్ చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. చిన్న పిల్లల ఫొటోలను పోస్ట్ చేస్తే వారి భద్రతకు ముప్పు తెచ్చినట్లేనని గుర్తుంచుకోవాలి. బ్యాంక్ ఖాతా ఇతర మదుపుల విషయాలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి.

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం



కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగులను విచారణ చేస్తున్న విజయనగరం డీసీహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకరరావు

డీసీహెచ్ఎస్‌గా పనిచేసిన రమేష్‌కిషోర్‌పై
కొవ్వూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విచారణ

కొవ్వూరు, మార్చి 20: గతంలో తూర్పుగోదావరిజిల్లా డీసీహెచ్ఎస్‌గా పనిచేసిన డాక్టర్ టి.రమేష్‌కిషోర్‌పై ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులపై బుధవారం కొవ్వూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విచారణ చేపట్టారు. విచారణ అధికారి, విజయనగరం డీసీహెచ్ఎస్ డాక్టర్ బి.గౌరీశంకరరావు ఫిర్యాదుదారులను, అప్పట్లో పనిచేసిన వైద్యులు, వైద్య సిబ్బందిని ఒక్కొక్కరిగా పిలిచి విచారించారు. డాక్టర్ బి.గౌరీశంకరరావు మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ న్యాయవాదులు గొట్టిముక్కల అనంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావులు గతంలో తూర్పుగోదావరి జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ టి.రమేష్‌కిషోర్‌పై ప్రభుత్వానికి, మెడికల్ అండ్ హెల్త్ విజిలెన్స్ అధికారులకు, జిల్లా కలెక్టర్ స్పందనలోను 2021 జూన్ 18వ తేదీన ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందన్నారు. రమేష్‌కిషోర్ రాజమహేంద్రవరం ఆసుపత్రిలో ఎక్కువకాలం పనిచేశారని, మహిళా ఉద్యోగులను వేధించడంతో వేధింపులు తాళలేక ఉద్యోగులు మెడికల్ లీవులు పెట్టారని, ఆరోగ్యశ్రీ డాక్టర్లకు ఇచ్చిన సొమ్మును సొంత అవసరాలకు వాడుకున్నారని, గ్లౌజులు పేషెంట్లతో కొనుగోలు చేయించారని, 8సంవత్సరాలుగా బదిలీ చేయకుండా ఎలా ఒకేచోట ఉంచారని వచ్చిన ఫిర్యాదులపై అప్పట్లో పనిచేసిన వైద్య సిబ్బందిని, ఫిర్యాదుదారులను, డాక్టర్లను విచారించారన్నారు. విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

'జవహర్ విషయంలో పునరాలోచన చేయాలి'



జవహర్‌తో మాట్లాడుతున్న మహిళలు

కొవ్వూరు, మార్చి 20: జవహర్ విషయంలో టీడీపీ అధిష్ఠానం పునరాలోచన చేయాలని మహిళలు వాపోయారు. బుధవారం నియోజకవర్గంలోని మహిళలు జవహర్ నివాసానికి చేరుకుని మద్దతు తెలిపారు. కొవ్వూరు టీడీపీ టిక్కెట్టును జవహర్‌కు ఇవ్వకుండా వేరేవారికి కేటాయించి జవహర్‌కు పార్టీ అన్యాయం చేసిందన్నారు. జగహర్ తీసుకునే నిర్ణయాలకు తామంతా అండగా నిలుస్తామన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో దళితులకు సుముచిత స్థానం లేకుండా గోపాలపురం నుంచి దిగుమతి చేయడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వేగి చిన్నా, బూరుగుపల్లి రాఘవులు, చావా శ్రీనివాస్, కోడూరి ప్రసాద్, కరుటూరి సతీష్, గారపాటి వెంకటకృష్ణ, బిక్కిన ఫణీంద్ర, పసలపూడి బోసు, ముప్పిడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నూకాలమ్మ విగ్రహ పత్రిష్ఠ



నూకాలమ్మ అమ్మవారికి పూజలుచేస్తున్న భక్తులు

కొవ్వూరు, మార్చి 20 : కొవ్వూరు 15వ వార్డు వాంబేకాలనీలో నూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం నూతనంగా నిర్మించి నూకాలమ్మవారి ఆలయంలో మచ్చ అంజి సాగర్ కుమారి దంపతులు పీటలపై కూర్చుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాంబేకాలనీ ప్రజలు నూకాలమ్మ వారికి చల్లకుండలతో నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ఆలయంలో భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు.

వృద్ధులతో గడిపిన విద్యార్థులు

చాగల్లు, మార్చి 20: స్థానిక శ్రీరాజరాజేశ్వరి విద్యాలయ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి స్థానిక వృద్ధాశ్రమంను సందర్శించారు. స్వీట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వృద్ధులు ఆనంద భాష్పాలతో ఆలింగనం చేసుకుని మీతో గడిపిన క్షణాలు చాలా సంతృప్తినిచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల డైరెక్టర్ వల్లిపల్లి వెంకట రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచి కుటుంబ సంబంధాలు, ప్రేమాను రాగాలను తెలియజేయడమే లక్ష్యంగా ఈకార్యక్రమంను నిర్వహించినట్లు చెప్పారు.

పౌష్టికాహారం విధిగా తీసుకోవాలి

నల్లజర్ల, మార్చి 20: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని గోపాలపురం సీడీపీవో త్రిపుర సుందరి అన్నారు. పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగం గా నల్లజర్ల మండలం ఘంటావారిగూడెంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందించేపౌష్టికాహారాన్ని నిర్లక్ష్యం చేయకుండా తీసుకోవాలని, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 9సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు మరింత పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో పద్మావతి, సూపర్‌వైజర్ హారతి, వెంకటలక్ష్మి, దుర్గా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో సుందరి

టెన్త్ ఇంగ్లీషు పరీక్షకు 58 మంది గైర్హాజరు

కొవ్వూరు, మార్చి 20: కొవ్వూరు పట్టణ, మండలంలో పదో తరగతి ఇంగ్లీషు పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయని కొవ్వూరు డీవైఈవో కె.వాసుదేవ రావు తెలిపారు. పట్టణ, మండలంలోని 8 పరీక్షా కేంద్రాలలో 1302 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 1244 మంది హాజరయ్యారు. 58మంది గైర్హాజరయ్యారైనట్లు డీవైఈవో తెలిపారు.

ఘనంగా కేశవస్వామి కల్యాణం

ఉండ్రాజవరం, మార్చి 20: ఉండ్రాజవరం గ్రామంలో బుధవారం రాత్రి శ్రీదేవి భూదేవి సహిత కేశవస్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. తొలత స్వామివారికి అభిషేకాలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు విష్ణుపారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి పల్లపు ప్రాంతాలు మునక

ఉండ్రాజవరం, మార్చి 20: మండలంలో బుధవారం మధ్యాహ్నం అకాల వర్షం కురిసింది. ఉద్యానవన తోటలకు ఉపయోగకరంగా ఉన్నా, పల్లపు వరి చేలల్లో నీరుచేరి మునిగాయి. దీంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. నీరు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో మురుగు డ్రైన్‌లు పొంగి ప్రవహించాయి. సుమారు రెండు గంటలపాటు ప్రజల ఇబ్బందులు పడ్డారు.

వేలివెన్నులో ఉచిత నేత్రవైద్య శిబిరం

ఉండ్రాజవరం, మార్చి 20: మండలంలోని వేలివెన్ను గ్రామంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక అయ్యప్ప దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. సుమారు 160 మంది రోగులకు పరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

రేపు విద్యుత్ వినియోగదారుల క్యాంప్ కోర్టు

తాళ్ళపూడి, మార్చి 20 : కొవ్వూరులోని ఏపీఈపీడీసీఎల్ సబ్ డివిజనల్ కార్యాలయంవద్ద శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం (క్యాంప్ కోర్టు 9 పరిష్కార వేదిక) ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విశ్రాంత న్యాయమూర్తి, సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ బి.సత్యన్నారాయణ అధ్యక్షతన ఉదయం 11 గంటల నుంచి జరుగు ఈ కార్యక్రమంలో వినియోగదారులు వారి సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ అవకాశం వినియోగించు కోవాలని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

గెలుపు కోసం అందరూ సహకరించండి

• టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్



కానూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న దుర్గేష్



తాడిమళ్ళలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే శేషారావు

పెరవలి, మార్చి 20: టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా నిడదవోలు నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న తనకు అందరూ సహకరించాలని ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ కోరారు. కానూరు, కానూరు అగ్రహారాల్లో గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వ విధానాలతో విసిగిపోయిన జనసేన అధినేత పవన్ ఓటు చీలిపోకూడదనే ఉద్దేశంతో మూడు పార్టీలను ఏకం చేశారని, దీనిలో భాగంగానే నిడదవోలు నుంచి పోటీ చేస్తున్నా నన్నారు. ఇక్కడ పనిచేసిన టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు అన్ని గ్రామాల్లో పట్టు కలిగి ఉన్నారని టీడీపీ కార్యకర్తలే ఆయనను కోరుకున్నప్పటికీ పొత్తులో భాగంగా తనకు సహకరించడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. నిడదవోలు టీడీపీ ఇన్‌చార్జి శేషారావు మాట్లాడుతూ పొత్తులో భాగంగా నిడదవోలు అభ్యర్థి కందుల దుర్గేష్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అతికాల శ్రీను, పిప్పర రవి, భూపతిరాజు రవివర్మ, వాకలపూడి వీర్రాజు, హనుమంతు సుబ్రహ్మణ్యం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుల దుర్గేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నిడదవోలు, మార్చి 20 : జనసేన, టీడీపీ, బీజేపీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశంపార్టీ నిడదవోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. బుధవారం నిడదవోలు మండలం తాడిమళ్ళలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కందుల దుర్గేష్‌ను పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనసేన ఇన్‌చార్జ్ భోగవల్లి ప్రసాద్, తెలుగుదేశం, జనసేనపార్టీల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేనలో చేరికలు

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన, టీడీపీ, బీజేపీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల దుర్గేష్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు తోపరాల కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన సీనియర్ నాయకులు సాగిరాజు రవికిరణ్, ఉప్పులూరి రామ్మోహన్‌రావు, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పెంటపాటి ప్రసాద్, కోరుమామిడి గ్రామానికి చెందిన ఉప్పల కాశీలను ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణానికి చెందిన గంటా శ్రీను, సమిశ్రగూడెం గ్రామానికి చెందిన ముస్లీమ్, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు సుమారు వంద మంది వరకు జనసేన పార్టీలో సభ్యత్వం స్వీకరించారు.



వేములూరు సమావేశంలో పాల్గొన్న ముప్పిడి వెంకటేశ్వరరావు

ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి : ముప్పిడి

కొవ్వూరు, మార్చి 20: అందరూ కలిసికట్టుగా పనిచేసి సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు గిఫ్టుగా అందించాలని టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలో టీడీపీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం నందమూరు, కుమారదేవం, కాపవరం గ్రామాలలో పర్యటించి టీడీపీ నాయకులను కలుసుకుని తనకు మద్దతు తెలియజేయాలన్నారు. ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మరపట్ల కళాధర్, అక్కిన రాంబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చాగల్లు: టీడీపీ, జనసేన, బీజేపీల కలయికతో నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కొవ్వూరు అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం నెలటూరు కళ్యాణమండపంలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా మనం పనిచేయాలని ఆయన అన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినప్పటికీనీ ప్రజలు వైసీపీ ప్రభుత్వంను సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఆళ్ళ హరిబాబు, టీడీపీ నాయకులు నాదెళ్ళ శ్రీరామ్, మాజీ ఎంపీపీ కేతా సాహెబ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మద్దిపాటి సురేష్, జనసేన నాయకుడు కొప్పాక విజయకుమార్, టీడీపీ నాయకులు నందిగం శ్రీను, తాళ్ళూరి హరిశ్చంద్రప్రసాద్, రాజాబాబు, శ్రీనివాసరావు, జొన్నకూటి వెంకాయమ్మ, ఊబా దుర్గ, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

కోడ్ వచ్చినా తీరు మారదా!



నిడదవోలు గణేష్‌చౌక్ సెంటరులో మున్సిపల్ లైటింగ్ స్థంభాలకు వైసీపీ రంగులు

నిడదవోలు, మార్చి 20: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కాంట్రాక్ట్‌ను (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) అన్ని రాజకీయపార్టీలు ఖచ్చితంగా అనుసరించాలని జిల్లా ఉన్న తాధికారులు చెబుతున్నా నిడదవోలు మున్సిపల్ అధికార్ల తీరు మారడంలేదు. పట్టణంలోని గణేష్‌చౌక్ నుంచి గణపతి థియేటర్ వరకు ఓవర్‌బ్రిడ్జి నుంచి గణేష్‌చౌక్ వరకు మున్సిపల్ ఎలక్ట్రికల్ స్తంభాలకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రంగులను గుర్తుచేసేలా విద్యుత్ దీపాలను ఏర్పాటుచేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా ఈ లైటింగ్ తీయకపోవడంపై అధికార పార్టీకి అధికార్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. సాయంత్రం నుంచి ఉదయం వరకు తెల్లవార్లు ఈ వైసీపీ రంగులతో విద్యుత్ దీపాలు యథేచ్ఛగా వెలుగుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం ఇదేనా ఎన్నికల కోడ్ అంటూ ప్రశ్నిస్తున్నారు.

వీటికి ఎన్నికల కోడ్ వర్తించదా!



వేళ్లచింతలగూడెంలో వైసీపీ రంగులు వేసిన రైతు భరోసా కేంద్రం

గోపాలపురం, మార్చి 20: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈనెల 16వ తేదీన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎన్నికల కోడ్‌ను అమలులోకి తెచ్చింది. దీంతో ఆయా రాజకీయ నాయకుల, పార్టీల చిత్రపటాలు ముద్రించిన ఫ్లెక్సీలను, హోర్డింగ్‌లను, రాజకీయ నాయకుల విగ్రహాలను తొలగించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. వేళ్లచింతల గూడెంలోని పాత రైతు భరోసా కేంద్రానికి, పెద్దాపురం, వేలచింతలగూడెం గ్రామాల మధ్య బేరర్‌కు ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఫ్లెక్సీలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చిత్రపటాలు, ఫ్లెక్సీలను తొలగించిన అధికారులకు ఈ ఫొటోలు కానరాకపోవడం గమనర్హం.

పిచ్చుకల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

• రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ కృష్ణప్రియ



దివాన్‌చెరువు, మార్చి 20: పిచ్చుకలను సంరక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఏపీ రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ జి.కృష్ణప్రియ అన్నారు. దివాన్‌చెరువులోని రాష్ట్రఅటవీ అకాడమీలో బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆవాసాల సంఖ్య తగ్గిపోవడం, కాలుష్యం, పర్యావరణ విధ్వంసం వంటి కారణాలతో పిచ్చుకల సంఖ్య తగ్గిపోతున్నదని చెప్పారు. పిచ్చుకల ఆవాసాలను సంరక్షించడానికి, వాటి మనుగడకు భరోసా ఇవ్వడానికి సమాజం సమిష్టి బాధ్యత స్వీకరించాలని కోరారు. తగుచర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తూర్పుకనుమల వైల్డ్‌లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో పాములపై అపోహలను తొలగించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావ రణంలో పాముల ప్రాముఖ్యతను సొసైటీ ప్రతినిధి మూర్తి పవర్‌పాయింట్ ప్రజం టేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో ట్రైనీలు, రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

కొవ్వూరు డీఎస్పీ రామారావు



కొవ్వూరు, మార్చి 20 : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయపార్టీల నాయకులు, అభ్యర్థులు తూచా తప్పక పాటించాలని కొవ్వూరు డీఎస్పీ కేసీహెచ్ రామారావు అన్నారు. బుధవారం కొవ్వూరు డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ రామారావు మాట్లాడుతూ కోడ్ ఆఫ్ కాండాక్ట్ అమలులో భాగంగా పోటీలో నిలిచే రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారానికి సంబంధించి సువిధ పోర్టల్‌లో అనుమతి పొందాలన్నారు. తాత్కాలిక పార్టీ కార్యాలయాలు ప్రారంభం, సభలు, సమావేశాలు, ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ, ప్రచారం, లౌడ్‌స్పీకర్లకు, స్ట్రీట్‌కార్నర్ మీటింగ్‌లకు, ఊరేగింపులు, బ్యానర్లు, జెండాలు ప్రదర్శన, ఎయిర్‌బెలూన్‌లు, హెలికాప్టర్, హెలిప్యాడ్ నిర్మాణం, వాహన వినియోగం, వాహనాలపై లౌడ్‌స్పీకర్లు ఏర్పాటుకు అనుమతులు పొందాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు, వారి మద్దతుదారులు నిర్వహించే పాదయాత్రలు, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఆటోలపై ప్రచారానికి సంబంధించి ప్రారంభించే స్థలం, సమయం, తేదీ పాల్గొనే నాయకులు ఎంత మంది, వినియోగించే వాహనాలు, రూట్ ముందుగా ఎన్ని కల రిటర్నింగ్ అధికారి, సంబంధిత పోలీస్ అధికారికి తెలియపరిచి, సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలన్నారు. అనుమతి లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఊరేగింపులు, ర్యాలీలు, పాదయాత్రలు, సభలు, సమావేశాలలో చేతికర్రలు, ఇనుపరాడ్లు తీసుకువెళ్లరాదన్నారు. పార్టీ జెండాలకు వాడే కర్రలు మూడు అడుగులకు మించి ఉండరాదన్నారు. బాణాసంచా, ప్రేలుడు స్వభావం కలిగిన పటాసులను ఉపయోగించరాదన్నారు. మద్యం సేవించిన వారిని అనుమతించరాదన్నారు. వాహన పైభాగంలో ఎక్కడం, రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు. సమావేశాలలో ఎత్తైన టవర్లు, ఫ్లెక్సీ స్టాండ్లు, గోడలపై ఎవ్వరిని ఎక్కనివ్వరాదన్నారు. సౌండ్‌బాక్స్‌ల ధ్వని పరిమాణాన్ని 10 డిసిబెల్‌లకు మించకుండా బాక్స్‌స్పీకర్ మాత్రమే ఉపయోగించాలన్నారు. కులమతాలను రెచ్చగొట్టే విధ ంగా నినాదాలు చేయరాదన్నారు. సాధారణ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదన్నారు. రోడ్లు దిగ్బంధం చేయరాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, కార్యాలయాలు, ప్రార్థనా స్థలాలు, పాఠశాలలకు 100 గజాల దూరంలోపు లౌడ్ స్పీకర్లను ఉపయోగించరాదన్నారు. అధికారులు ప్రశ్నించినపుడు అనుమతి పత్రాలను చూపించాలన్నారు. ఎన్నికల నిబంధ నలలో భాగంగా రూ.50వేలకు మించి నగదు రవాణా చేయరాదన్నారు. అత్యవసర పరిస్థితులలో నగదు తీసుకువెళ్లవలసి వస్తే దానికి సంబంధించిన ఆధారాలు చూపాలన్నారు. పోలింగ్ బూత్‌లకు 200 మీటర్లలోపు పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయరాదన్నారు.

ఓం నమో నారసింహాయ!

ఘనంగా ప్రారంభమైన నరసింహస్వామి కల్యాణోత్సవాలు



కొండపైన స్వయంభు లక్ష్మీనరసింహస్వామికి పూజలు చేస్తున్న రాజా

కోరుకొండ, మార్చి20: చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దివ్యకల్యాణ మహోత్సవాలు బుధవారం తెల్లవారుజామున వైభవంగా ప్రారంభమయ్యాయి. కల్యాణశోభతో అలంకృతుడైన లక్ష్మీ నరసింహస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. కొండపైన స్వయంభుగా వెలిసిన స్వామివారిని పవిత్ర ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవుని కోనేరు వద్దభక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి కొండ దిగువన గల పాదాలవద్ద బెల్లం పానకాలు పోశారు. అనంతరం 600లకు పైగా స్వామివారి మెట్లకు పసుపురాసి బొట్టు పెట్టుకుంటూ గోవిందా అంటూవేలాది మంది భక్తులు స్వామివారి కొండ ఎక్కి స్వయంభు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. మెట్లకు ఇరువైపులా కొండ పొడవునాభక్తులు దీపాలు వెలిగించారు. కొండ ఎక్కలేని భక్తులు దిగువ దేవస్థానంలో ప్రతిష్ఠించి స్వామివారిని దర్శించుకున్నారు. నరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో పొన్నచెట్లు వెలిగించడం ఇక్కడ సాంప్రదాయం. కొండపైన, కొండ దిగువన పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. అన్నవరం దేవస్థానం అదనపు కమిషనర్ కె.రామచంద్రమోహన్, బీజేపీ నాయకుడు నీరుకొండ వీరన్నచౌదరి స్వామి వారిని దర్శించుకున్నారు.

వైభవంగా స్వామివారి రథోత్సవం

చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్యకల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం ప్రారంభమైంది. అంతకుముందు స్వామి,అమ్మవారిని పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెగా అలంకరించి శాస్త్రోక్తంగా నిర్వహించిన కార్యక్రమాలను వైకానస ఆగమ బ్రహ్మ పాణింగపల్లి పవన్‌కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో అనువంశక అర్చక స్వాములు నిర్వహించారు. అనంతరం అన్నవరం దేవస్థానం అదనపు కమిషనర్ కె. రామచంద్రమోహన్ ఆధ్వర్యంలో నరసింహస్వామి దేవస్థానం ఎస్వీ రంగరాజభట్టర్, లక్ష్మీనరసింహస్వామి భట్టర్ ఆధ్వర్యంలో రథానికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజశ్రీ దంపతులు, బీజేపీ నాయకుడు నీరుకొండ వీరన్నచౌదరి, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు గోవిందా అంటూ రథాన్ని ముందుకు లాగారు. దేవస్థానం నుంచి ప్రారంభమైన రథోత్సవం 200 మంది స్వామి మాల ధరించిన భక్తులు భజనలు, గరగనృత్యాలు, కోలాటనృత్యాలు, మంగళ వాయిద్యాలు, మేళతాళాలతో కోరుకొండ పరిసర ప్రాంతాలు గోవిందా అంటూ రథోత్సవం ముందుకు సాగింది. స్వామి వారి రథం పాండురంగ స్వామి ఆలయం వచ్చేసరికి కొత్తసారిగా ఈదురుగాలులు వర్షం రావడంతో స్వామి వారి రథోత్సవం అరగంటపాటు అక్కడ ఆగింది. వర్షం అనంతరం తిరిగి స్వామి వారి రథోత్సవం యథావిధిగా ముందుకు సాగింది. వర్షం తగ్గకపోవడంతో వర్షంలోనే స్వామి వారి రథాన్ని ఉత్సాహభరితంగా రథాన్ని ముందుకు లాగారు. స్వామివారి రథోత్సవం మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమై సాయంత్రం 6గంటలకు ముగిసింది. నాలుగు మాఢవీధుల్లో స్వామి వారు అతిపెద్ద రథంపైఆశీనులై లక్ష్మీదేవితో కలిసి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు లక్షలాది అరటిపండ్లు స్వామి వారి రథంపై వేసి మొక్కులు చెల్లించుకున్నారు.



కోరుకొండలో నరసింహస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, అనంత పద్మనాభ స్వామివార్ల
కల్యాణ మహోత్సవాలు

• తిరుమల, అంతర్వేది నుంచి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు

కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి శ్రీ భూ సమేత అనంత పద్మనాభ స్వామివార్ల దివ్య కల్యాణ మహోత్సవం బుధవారంరాత్రి 11గంటలకు వైకానస ఆగమశాస్త్రం ప్రకారం అంగరంగ వైభవంగా జరిగింది. ఒకేరోజు ఒకే శుభముహూర్తంలో ఇటు లక్ష్మీనరసింహస్వామి, క్షేత్ర పాలకుడైన శ్రీ భూసమేత అనంత పద్మనాభ స్వామివారిది ఒకే వేదికపై నిర్వహించడం ఇక్కడ సాంప్రదాయం. రథోత్సవం అనంతరం బుధవారంరాత్రి స్వామి,అమ్మవారిని రథంపై నుంచి ఎదుర్కోలుతో నూతన వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు సమర్పించి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చరణల మధ్య ఆలయానికి తోడ్కొని వచ్చారు. అక్కడ స్వామివారికి, అమ్మవారికి మంగళస్నానాలు వైకానస ఆగమ శాస్త్రం ప్రకారం జరిపించారు. అనువంశక ధర్మకర్తలు పరాసర లక్ష్మీనరసింహభట్టర్, పరాసర రంగరాజ భట్టర్ స్వీయ పర్యవేక్షణలో వైకానస ఆగమ బ్రహ్మ, పాణింగపల్లి పవన్‌కుమార్ ఆచార్యులు కల్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాలను పెద్దింటి రంగా ప్రసాద్ దంపతులు, పెద్దింటి చంటిబాబు దంపతులు పీటలపై కూర్చుని కల్యాణం జరిపించారు. వీరితోపాటు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు, అన్నవరం దేవస్థానం జాయింట్ కమిషనర్ కె.రామచంద్రమోహన్ మరో 300 మంది యజమాన దంపతులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు, అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారు, రాజమహేంద్రవరంనకు చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారి తుమ్మిడి బ్రదర్స్, కోరుకొండ గ్రామ పంచాయతీవారు స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. స్వామివారి కల్యాణ మహోత్సవాలు తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.



స్వామి అమ్మవార్ల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు